అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

బుధవారం 01 ఫిబ్రవరి 2023 పేజీలు : 04


# ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు

-సంతోషకరమైన వాతావరణంలో గడపగడపకూ మన ప్రభుత్వం జరుగుతోంది

- రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి




ఇంటింటికీ సంక్షేమ పథకాలను గురించి తెలియజేస్తున్న రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**రాప్తాడు, జనవరి 31 ప్రభాతవార్త**

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలిపారు. మంగళవారం రాప్తాడు మండలం యర్రగుంట గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. మండల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వాలెంటీర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి కలిగిన లబ్దిని వివరిస్తూ అందుకు సంబంధించిన పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులకు రైతు భరోసా, ఇన్‌పుట్ సబ్సిడి, పంటల బీమా, రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు పంపిణీ గ్రామాల్లోనే అందుబాటులోకి తీసుకొచ్చాం. వాలెంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందేలా చేస్తున్నాం. ప్రతి నెలా 1వ తేది వచ్చిందంటే చాలు ఇళ్లవద్దకు వెళ్లి లబ్దిదారులకు పింఛన్లు అందిస్తున్నారు. చాలా సంతోషకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతోంది. ప్రజలందరూ సంతోషంగా ఉన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి వచ్చిన తర్వాత సకాలంలో వర్షాలు కురవడంతో ప్రతి చెరువుకూ నీళ్లు రావడంతో భూ గర్భ జలాలు పెరిగాయి. గతంలో 600 అడుగుల్లోనూ నీళ్లు పడని ప్రాంతాల్లో ఇప్పుడు 200 అడుగుల్లో నీళ్లు పడుతున్నాయి. గతంలో వెయ్యి అడుగులైనా నీళ్లు పడని ప్రాంతాల్లో ఇప్పుడు 400 అడుగుల్లోపే నీళ్లు పడే పరిస్థితి. రాప్తాడు నియోజకవర్గంలో ప్రతిచెరువుకూ నీళ్లిచా ్చం. పేరూరు డ్యాంకు నీళ్లిచ్చాం. రైతులు పూర్తిగా సంతృప్తిగా ఉన్నారు. మళ్లీ జగన్‌మోన్‌రెడ్డి సీఎం కావాలి. కలకాలం రాజన్న రాజ్యం ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, స్టోర్ డీలర్లు, మండల నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, అధికారులు పాల్గొన్నారు.

# సీయం జగన్ విశాఖ రాజధాని ప్రకటన వెనుక అనేక కారణాలు

-వివేకానందరెడ్డి హత్య కేసులో సీబీఐ వేగం పెంచడంతో ఉన్నఫళంగా సీయం ప్రకటన

-హత్య జరిగిన రోజు అవినాష్‌రెడ్డి సెల్‌ఫోన్లో ఎవరెవరితో మాట్లాడారో అనే అంశం కీలకం

-ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్



**ఉరవకొండ, జనవరి 31 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఢిల్లీలో ఉన్నఫలంగా విశాఖే ఆంధ్రప్రదేశ్ రాజధాని అంటూ చేసిన ప్రకటన వెనకాల అనేక రాజకీయ కారణాలు కనబడుతున్నాయని ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజధాని ప్రకటనకు ఈరోజు, ఈ సమయం ఎంచుకోవడానికి ప్రధాన కారణం సుప్రీం కోర్టు ఒక వైపు హైదరాబాద్‌లో వై.ఎస్.వివేకానందరెడ్డి హత్య కేసు విచారణ చేపట్టాలని మార్చడం, సీబీఐ శరవేగంగా కదలడం, సీబీఐ అధికారులు కడపకు రావడం, అవినాష్‌రెడ్డి విచారణ ప్రారంభించడం, ఆయన హత్య జరిగిన రోజు ఎవరెవరితో సెల్‌ఫోన్‌లో మాట్లాడారు అన్న విషయమై ఆరా తీయడమేనన్నారు. అవినాష్‌రెడ్డి కాల్‌డేటా వివరాలు కీలకంగా మారడం, ఇవన్నీ వెలుగులోకి వస్తే తమ పునాదులు కదులుతాయన్న ఆలోచనతోటి వెలుగులోకి రాకుండా ప్రజల దృష్టిని మరల్చడానికి ముఖ్యమంత్రి జగన్ ఈ ప్రకటన చేశారన్నారు. ఈ ప్రకటన చేయడానికిగల కారణాలను ఒకసారి వెనక్కువెళ్లి చూస్తే ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతేనని స్పష్టమైన తీర్పునిచ్చిందన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టుకు అప్పీలుకు వెళితే అది పెండింగ్‌లోనే ఉందన్నారు. ముఖ్యమంత్రి జగన్ చేసిన ప్రకటన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పుకు విరుద్ధంగా ఉందని ఇది కచ్చితంగా కోర్టు దిక్కరణగానే భావించాల్సి ఉంటుందని పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.

# బాల్య వివాహాల విషయంలో కఠినంగా వ్యవహరించండి



జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

**అనంతపురం, జనవరి 31 ప్రభాతవార్త బ్యూరో**

బాల్య వివాహాలు చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. సామాజిక కారణాల దృష్ట్యా బాల్య వివాహాలను ఆపడం, తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం వరకే అధికారులు బాధ్యతగా నిర్వహిస్తున్నారని, ఇదే అదనుగా కొందరు కొన్ని రోజుల తర్వాత ఇతర రాష్ట్రాలకు వెళ్లి గుట్టు చప్పుడు కాకుండా పెళ్లిళ్లు జరిపిస్తున్నారన్నారు. ముఖ్యంగా కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో ఎక్కువగా కనిపిస్తున్న ఈ సంప్రదాయంపై ఉక్కుపాదం మోపాలన్నారు. బాల్య వివాహాలు నిర్వహించే తల్లిదండ్రులపై బైండోవర్ కేసులు, క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. టినేజీ య ఉవత సాధికారతతోనే బాల్య వివాహాలను సంపూర్ణంగా నివారించగలమని గుర్తుంచుకోవాలన్నారు. బాల్య వివాహాలలో పెద్దలు బలవంతంగా కనీస వయసు లేని వారికి పెళ్లిళ్లు చేసే సందర్భాలతోపాటు టీనేజీ పిల్లలు సొంతంగా భాగస్వామిని ఎంపిక చేసుకుని, వైవాహిక బంధంటకి అడుగు పెడుతున్న సందర్భాలు ఉంటున్నాయన్నారు. యువతలో సాధికారత పెంపొందించడం ద్వారానే రెండు రకాల బాల్య వివాహాలు నిర్మూలించగలమన్నారు. స్థానిక కలెక్టరేట్‌లో మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి కిశోర బాలికల సాధికారత, బాల్య వివాహాల నివారణ కార్యక్రమంపై జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బాల్య వివాహాలతోపాటు పాఠశాలల్లో మొబైల్ వాడకం యుక్త వయస్సు విద్యార్థులపై చూపుతున్న దుష్ప్రభావాలు, జోగిని, బసివినిల సంక్షేమం కోసం చేపట్టాల్సిన చర్యలు, ఫోక్సో కేసు బాధితుల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సభ్యులు విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యూసి చైర్‌పర్సన్ రామలక్ష్మి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ వీర అబ్బాయి, సీఈఓ భాస్కర్‌రెడ్డి, డిస్ట్రిక్ పంచాయితీ ఆఫీసర్‌ప్రభాకర్‌రావు, జిల్లా బాలల సంరక్షణ అధికారి, సుబ్రహ్మణ్యం, డీఈఓ కృష్ణయ్య, పిఓఎస్ఎస్ఎ తిలక్ విద్యా సాగర్, డివిఈఓ వెంకటరమణనాయక్, ఆర్ఐఓ సురేష్‌బాబు, మున్సిపల్ కమిషనర్ భాగ్యలక్ష్మి, పిడి మెప్మా విజయలక్ష్మి, డిసిపిఓ డాక్టర్ సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ కమిషనర్ ఎండోమెంట్ రామాంజినేయులు, అన్ని ప్రాజెక్టుల సిడిపిఓలు, ఎన్జీఓలు, చైల్డ్‌లైన్, డిసిపియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# రాష్ట్రంలో కీలకమైన మార్పు రానుంది

- మంత్రి పెద్దిరెడ్డిపై పోటీకి నేను చాలు - పుంగనూరు రామచంద్ర యాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న రామచంద్ర యాదవ్

**పుట్టపర్తిటౌన్, జనవరి 31, ప్రభాతవార్త**

రాబోవు రోజులలో రాష్ట్రంలో సంచలనమైన కీలకమైన మార్పులు వస్తాయని, ప్రముఖ పారిశ్రామిక వేత్త పుంగనూరు రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్న అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లిలో సాయి శ్రీనివాస ఫంక్షన్ హాలులో జిల్లా యాదవ సంఘం నాయకులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలపై అణచివేత ధోరణి అధికమైందని, ఈ ధోరణికి అంతం పలుకుతూ రాజకీయ విప్లవం వస్తుందన్నారు. ఈ అరాచరక దౌర్జన్యాలకు చరమగీతం పాడడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. పుంగనూరులో పెద్ది రెడ్డి అరాచకాలు మితిమీరి పరాకాష్టకు చేరాయన్నారు. పుంగనూరులో చంద్రబాబు దమ్ముంటే పోటీ చేయాలని, లేదా కుప్పంలో ఇద్దరం పోటీ చేద్దామా? అంటూ పెద్దిరెడ్డి సవాలు విసిరారని, పోటీకి చంద్రబాబు అవసరం లేదని, తానే పోటీ చేస్తానని, ఈ పోటీకి నీవు సిద్ధామా? అంటూ సవాల్ విసిరారు. బడుగు, బలహీన వర్గాలు 90 శాతం ఉన్నారని, వారి ఓటు బ్యాంకుతోనే పార్టీలు గెలుస్తున్నాయన్నారు. అయితే ఆ వర్గాలకు చేసింది ఏమీ లేదన్నారు. ఏ పార్టీలో చేరుతారని విలేకరులు ప్రశ్నించగా, రాష్ట్రమంతా పర్యటిస్తానని, ఏ పార్టీలో చేరేది ఇప్పుడే చెప్పలేనని, 2024 ఎన్నికల్లో మాత్రం రాష్ట్ర ముఖచిత్రమే రాజకీయంగా మారబోతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యుడు రాజశేఖర్ యాదవ్, ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు రామక్రిష్ణయాదవ్, సత్యసాయి జిల్లా అధ్యక్షుడు లక్ష్మినరసప్ప యాదవ్, నాయకులు నారాయణ స్వామి యాదవ్, చిన్నగాని నరసింహులు యాదవ్, బిసి నాయకుడు సామకోటి ఆదినారాయణ, ఉమాపతి యాదవ్, బి.రాజశేఖర్ యాదవ్, వెంకటేష్ యాదవ్, వి.రామాంజినేయులు యాదవ్, సాయిప్రసాద్ యాదవ్, కిరణ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# 5వేల మైలు రాయి దాటిన చాట్‌బోట్ మొబైల్ ఫోన్ల రికవరీ

**ఇప్పటి వరకు రూ.8.25 కోట్ల విలువ చేసే 5077 మొబైల్ ఫోన్లు అ ందజేత : అనంతపురం ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి**

**- 15 ఇతర రాష్ట్రాల ప్రజలకు, మన రాష్ట్రంలో 18 జిల్లాల ప్రజలకు పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు అందజేయడం పట్ల సర్వత్రా హర్షం**

**- ఇతర రాష్ట్రాల జిల్లాల ప్రజల కోసం ప్రొఫెషనల్ కొరియర్ సంస్థ సహకారంతో ఉచిత డోర్ డెలివరీ కార్యక్రమం ప్రారంభం**




రికవరీ ఫోన్లను బాధితులకు అందజేస్తున్న దృశ్యం, రికవరీ ఫోన్లు, రికవరీ చేసిన పిసిలను అభినందిస్తున్న ఎస్పీ పక్కీరప్ప

**అనంతపురం క్రైం, జనవరి 31 ప్రభాతవార్త**

చాట్‌బోట్ సేవలు ప్రారంభించి తక్కువ కాలంలోనే ఇప్పటి వరకు రూ.8.25 కోట్ల విలువ చేసే 5077 మొబైల్‌ఫోన్లు రికవరీ చేశామని జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి తెలిపారు. అందులో భాగంగా మంగళవారం 700 మొబైల్‌ఫోన్లను అందజేసి, మిగతావి ఇదివరకే పంపిణీ చేశామని తెలిపారు. మొబైల్‌ఫోన్ల రికవరీలో రాష్ట్రంలోనే అనంతపురం జిల్లా మొదటి స్థానంలో నిలిచిందన్నారు. ప్రజలు పోగొట్టుకున్న ఫోన్లను భారీగా రికవరీ చేసి ముట్టజెప్పుతుండటంతో బాధజతుల్లో హర్షం వ్యక్తం అవుతుందన్నారు. భారీ స్థాయిలో రికవరీ చేసి బాధితులకు ముట్టజెప్పడంలో శ్రమించిన జిల్లా పోలీస్ టెక్నికల్ విభాగాన్ని రాష్ట్ర డిజిపి కెవి.రాజేంద్రనాథ్‌రెడ్డి అభినందించారన్నారు. పోలీస్‌స్టేషన్లకు వెళ్లకుండా ఫైర్ నమోదు చేయకుండా ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు రికవరీ చేసి ముట్టజెప్పాలనే సంకల్పంతో గత మార్చి 17 ప్రారంభించిన వాట్సాప్ 9440796812 సేవలు, మరింత ప్రజలకు సులువైన సేవలు అందించడానికి గత జూన్ 26న చాట్‌బోట్ సేవలు ప్రారంభించడం జరిగిందన్నారు. 15 రాష్ట్రాల బాధిత ప్రజలకు రికవరీ చేసి ఫోన్లను అందించారు. చాట్‌బాట్ ద్వారా మొబైల్ ఫోన్లరికవరీలో తీవ్రంగా శ్రమించిన జిల్లా పోలీసులకు ఎస్పీ చేతులుమీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు.

# ఫిబ్రవరి 3న మహాపుణ్యక్షేత్రం శ్రీశైలం పాదయాత్ర



టిడిపి నేత పెరుమాళ్ల జీవానందరెడ్డి

**అనంతపురం, జనవరి 31 ప్రభాతవార్త బ్యూరో**

ఫిబ్రవరి 3వ తేదిన అనంతపురం పట్టణం నుంచి శ్రీశైలం వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు పిజెఆర్ సోషల్ సర్వీసెస్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు పెరుమాళ్ల జీవానందరెడ్డి పేర్కొన్నారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడరుతూ.. శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆశీస్సులతో ప్రతి సంవత్సరం అనంతపురం జిల్లా నుంచి శ్రీశైలం వరకు పాదయాత్ర చేస్తున్నామని అందులో భాగంగా ఈ సంవత్సరం నిర్వహించిన పాదయాత్ర ఏడవ సంవత్సరం అని ఏడు అడుగుల శివలింగాన్ని పూలాభిషేకం చేసుకుంటూ భక్తుల నడుమ ఫిబ్రవరి 3న అనంతపురంలో బయలుదేరి ఫిబ్రవరి 4వ తారీఖున పామిడి ఫిబ్రవరి 5వ తేదిన గుత్తి పట్టణంలో పాదయాత్ర కొనసాగుతుందని జీవానందరెడ్డి తెలిపారు. ఏడు అడుగుల శివలింగాన్ని పూలాభిషేకం చేసుకుంటూ శ్రీశైలం వరకు స్వామివారి కీర్తనలు భజనలు పూజా కార్యక్రమాలతో రోజు 18 కిలోమీటర్ల వరకు పాదయాత్ర కొనసాగుతుందన్నారు. శ్రీశైలంలో పురవీధులలో ఊరేగింపు చేసి శివరాత్రిన స్వామివారి ఉత్సవాల్లో పాల్గొని తిరిగి పెనుకొండ సమీపంలో ఉన్నటువంటి శ్రీకైలాసం దేవస్థానంలో ఏడు అడుగుల శివలింగాన్ని ప్రతిష్టిస్తామన్నారు. లోక కళ్యాణార్థం కోసం పాదయాత్ర చేస్తున్నామన్నారు. ఉద్యోగాలు లేక యువత చాలా వరకు పెడదోవ పట్టిందన్నారు. ప్రతి మండలంలోనూ పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రతి రైతు సంతోషంగా ఉండాలని పార్వతి పరమేశ్వర్ల ఆశీస్సులు ఉండాలని పాదయాత్ర చేస్తున్నామన్నారు. జీవానందరెడ్డితో కలిసి పాదయాత్ర వెళ్లదలచిన స్వాములు కానీ భక్తులుకు అన్ని సదుపాయాలు కల్పించి భోజన వసతి తిరిగి నచ్చుటకు వాహనాలు కూడా ఏర్పాటు చేశామన్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

- వ్యవస్థ పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంచండి - అసాంఘిక శక్తుల పట్ల నిఘా ఉంచండి

**- రోడ్డు పమాదాలు నివారించండి...- ఇసుక జిల్లా దాటనివ్వకండి - వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎస్పి రాహుల్‌దేవ్ సింగ్**




వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్, ఎఎస్‌పి రామకృష్ణప్రసాద్

**పుట్టపర్తి, జనవరి 31, ప్రభాతవార్త**

నిబంధనలు ఉల్లంఘించి ప్రవర్తిస్తే అధికారులు, పోలీసులపై చర్యలు తప్పవని శ్రీసత్యసాయి జిల్లా ఎస్పి రాహుల్‌దేవ్ సింగ్ హెచ్చరించారు. మంగళవారం పుట్టపర్తి ఎస్‌పికార్యాలయం నుండి జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. నెలవారి నేరసమీక్షలో భాగంగా ఎస్‌పి పలు ఆదేశాలు ఇచ్చి సూచనలు చేశారు. పోలీసు వ్యవస్థ పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంచే విధంగా తమ పనితీరు ఉండాలన్నారు. పోలీస్ స్టేషన్‌లకు వచ్చే స్పందన ఫిర్యాదు దారుల పట్ల మర్యాదగా వ్యవహరించాలన్నారు. ప్రజల సమస్యలు విని వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ పడకూడదని, వ్యవతిరేక కార్యక్రమాలపై, సాంఘిక శక్తులపై నిరంతర నిఘా ఉంచాలన్నారు. చోరీలు, జూదం, గుట్కా, మట్కా, బెట్టింగ్ వంటి వాటిని రూపుమాపాలన్నారు. మహిళలపై జరిగే నేరాలను కట్టడి చేయడమేకాకుండా వాటిపై సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. ఫోక్స్ తదితర కేసులో అలసత్వం వహించరాదన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ఏమాత్రం నిర్లక్ష్యం తగదన్నారు. నిందితుల అరెస్టుల విషయంలో తీసుకోవాల్సిన చట్టపరమైన సూచనలు చేశారు. ఫ్యాక్షన్ కట్టడికి ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. అటువంటి వారు వారి అనుచరులపై నిఘా పెంచాలన్నారు. దొంగతనాలు, దోపిడీలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఘటనా స్థలాల్లో ఆధారాలు సక్రమంగా, శాస్త్రీయ పద్ధతుల్లో సేకరించి దర్యాప్తు సమగ్రంగా చేపట్టాలన్నారు. అప్పుడు నిందితులకు తగిన శిక్షపడే అవకాశం ఉందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేకంగా కృషి చేయాలన్నారు. అక్రమ మద్యంనిరోధించాలని, కర్ణాటక మద్యం సరఫరా కాకుండా గట్టి చర్యలు చేపట్టాలన్నారు. యేడాది పాటు జరిగిన గ్రేవ్ కేసులు, అంతకు మునుపు పెండింగ్‌లో ఉన్న యుయుఐ కేసులు ఫ్యాక్షన్, ఎస్‌సి, ఎస్‌టి కేసులకు సంబంధించి ఆయా సర్కిళ్ళ వారీగా స్థితిగతులు,పురోగతిపై ఎస్‌పి ఆరాతీశారు. వాటికి సంబంధించి మేలుకోలు దిశానిర్దేశ్యం చేశారు. నేరపరిశోధన, అధికారుల పనితీరుపై కూడా సమీక్షించారు. ఎట్టి పరిస్థితుల్లోను పోలీస్ అధికారులు నిబంధనలకు లోబడి విధులు నిర్వహించాలని, లేనిపక్షంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎఎస్‌పి రామకృష్ణప్రసాద్, ఎస్‌బి డిఎస్‌పి ఉమామహేశ్వర్ రెడ్డి, ఎస్‌బి సిఐ రవీందర్ రెడ్డి, డిసిఆర్‌బి సిఐ సుబ్బారావు, జిల్లాలోని డిఎస్‌పిలు, సిఐలు ఎస్‌ఐలు, వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

# పాదయాత్రకు అడుగడుగునా జననీరాజనం

**- నవరత్నాలతో అర్హులందరికి లబ్ది - పాదయాత్రలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి**



పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

**పెద్దవడుగూరు, జనవరి 31 ప్రభాతవార్త**

ప్రజా సంక్షేమయాత్ర పేరుతో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పెద్దవడుగూరు మండలంలో చేపట్టిన పాదయాత్రకు అడుగ ుడుగునా జననీరాజనం పట్టారు. ఐదవ రోజు మండలంలోని కొండుపల్లి, భీమునిపల్లి, రావులుడికి గ్రామాల్లో ఆయన పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నవరత్నాల పథకాలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో జనరంజకపాలన అందిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నేరుగా వారి ఖాతాల్లో నగదు జమ చేస్తోందన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా ముఖ్యమంత్రి రా ష్ట్రంలో పారదర్శక పాలన సాగి స్తున్నారన్నారు. జగనన్న ప్రభుత్వంలో అరు ్హలైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. పాదయాత్రలో ఎమ్మెల్యే అందరిని ఆప్యాయంగా పలుకరిస్తూ సంక్షేమ పథకాలు అందుతున్నాయా అంటూ అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో మరోమారు వైసిపి ప్రభుత్వానికి పట్టం కట్టాలని ఆయన ప్రజలను కోరారు. ఈ పాదయాత్రలో తాడిపత్రి మార్కెట్ యార్డుచైర్మన్ హరినాథ్‌రెడ్డి, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి గూడూరు సూ ర్యనారాయణరెడ్డి, మండల వైసిపి కన్వీనర్ శరభారెడ్డి, జిల్లా అధికారప్ర తినిధి పాశం రంగస్వామి, పార్లమెంట్‌యూత్ ప్రధాన కార్యదర్శి లక్కు రామ చంద్రారెడ్డి, జెడ్‌పిటిసి భాస్కర్‌రెడ్డి, మండల సర్పంచుల అధ్యక్షులు యాపా ర్ల కృష్ణారెడ్డి, మాజీ జెడ్‌పిటిసి చితంబరరె డ్డి, బిసి నాయకులు వెంకటస్వామిగౌడ్, ప్రకాష్‌రెడ్డి, మధురెడ్డి, పూల సాంబశివుడు, లక్షుంపల్లి రాంభూపాల్‌రెడ్డి, హరి, పుట్లూరు సూర్యనారాయణ రెడ్డి, గుత్తి అనంతపురం విశ్వనాథరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, కాసేపల్లి రామకృషా ్ణరెడ్డి, యువ నాయకులు గూడూరు అజయ్‌రెడ్డి, వైఎస్ఆర్‌సిపి మీడియా నియోజకవర్గం కార్యదర్శి బ్రహ్మారెడ్డి, శేషారెడ్డి, చిన్నవడుగూరు క్రిష్ణారెడ్డి, మ ధు, సర్పంచులు, ఎంపిటిసిలు, మండల నాయకులు, కార ్యకర్తలు పాల్గొన్నారు.



సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

## సీజ్ చేసిన వాహనాలు వేలం


అక్రమ మద్యం కేసులో పట్టుబడ్డ వాహనాలు

**డి.హిరేహాళ్ జనవరి 31 ప్రభాతవార్త :** మండలంకు సరిహద్దున ఉన్న కర్నాటక ప్రాంతం నుండి గతంలో అక్రమ కర్నాటక మద్యం తరలిస్తు పట్టుబడ్డ వాహనాలను ఫిబ్రవరి 2న 10గంటలకు స్టేషన్ ఆవరణలో బహిరంగ వేలం వేయనున్నట్లు డి.హిరేహాళ్ ఎస్.ఐ. రామకృష్ణారెడ్డి మంగళవారం తెలిపారు. పట్టుబడిన వానాలు 17 ద్విచక్ర వాహనాలు, 1 ఆటో ఉందని ద్విచక్ర వాహనాల వేలం పాటలో పాల్గొనె వ్యక్తులు రూ.4000లు ఆటో వేలం పాటలో పాల్గొనే వారు రూ.10000లు ముందుగా డిపాజిట్ చెల్లించి టోకన్ నెంబరు పొంది వేలం పాటలో పాల్గొనాలని ఎస్.ఐ. చెప్పారు.

## వ్యాధులపై సిబ్బందికి అవగాహన


వైద్యాధికారులు, సిబ్బందికి సూచనలిస్తున్న డిఎంఓ

**డి.హిరేహాళ్ జనవరి 31 ప్రభాత వార్త :** మలేరియా, డెంగ్యూ లాంటి పలు వాధ్యులపై వైద్య సిబ్బందికి జిల్లా మలేరియా అధికారి ఓబులు అవగాహన పరచారు. ఆయన మంగళవారం డి.హిరే హాళ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భగా ఆయన వైద్యాధికారులు శ్రవణ్‌కుమార్, నజ్రీన్, ఎంపిహెచ్ఓ రాజశేఖర్‌రెడ్డి సిబ్బంది తో పిహెచ్‌సిలో సమావేశం నిర్వహించారు. ఓపి లో నమోదైన జ్వరం కేసులు, డ్రైడే, ఫ్రైడే, వెక్టర్ హైజిన్ గురించి డిఎంఓ వైద్యాధికారిని విచారించి తెలుసుకుని సిబ్బందికి అవగాహన కల్పించారు. రక్తపూతలు లక్ష్యం మేరకు చేయాలని డ్రై డే, ఫ్రై డే వెక్టర్ హైజిన్ ప్రోగ్రాం పిహెచ్‌సి పరిదిలోని అన్ని గ్రామాల్లోని అన్ని గృహాలు పూర్తి చేయాలని శుక్ర, శనివారం రెండు రోజులు చేయాల్సి ఉంటుందని డిఎంఓ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. గృహదర్శనములు, లార్వా గుర్తింపు, అబేట్, టియోపాస్, మాథియన్ మందు వాడాల్సిన పద్దతుల గురించి సిబ్బందికి సూచించారు. ఫైలేరియా, మలేరియా, డెంగ్యూ కేసుల వివరాలు చేపట్టాల్సిన చర్యలు లాంటి వివరాలపై సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిధర్, ఎంపిహెచ్ఈఓ, కాజ్యకాదుర్గం, రాయదుర్గం సబ్‌యూనిట్ అధికారులు అబ్దుల్‌ఖాదర్, తిరుపాల్‌నాయక్, డి.హిరేహాళ్ పిహెచ్‌సి సిబ్బంది సూపర్‌వైజర్ జ్ఞానేశ్వరి, ఆరోగ్య కార్యకర్తలు శ్రావణి, సుజాత, శికుమార్, చంద్రకళ, వసంతమ్మ, మల్లిక, సుకన్య, సిబ్బంది గణేష్, చినబాబు, శివయ్య పాల్గొన్నారు.

## గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి


ఎంపిపి లక్ష్మీదేవి సోమనాథరెడ్డి

**శెట్టూరు, జనవరి 31 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గడపగడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని బుధవారం శెట్టూరు మండలం చెర్లోపల్లి, మాలేపల్లి పంచాయితీలలో బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ పాల్గొంటున్నారన్నారు. అందువల్ల మండలంలోని ప్రతి ఒక్క ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు ముఖ్య నాయకులు పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయాల్సిందిగా కోరుతున్నామని ఎంపిపి లక్ష్మీదేవి సోమనాథరెడ్డి ఒక ప్రకటన ద్వారా కోరారు.

## మధ్యాహ్న భోజనంను తనిఖీ చేసిన జనసేన నాయకులు


విద్యార్థులతో మాట్లాడుతున్న జనసేన నాయకులు

**బొలంగువ్వ, జనవరి 31 ప్రభాత వార్త :** మండల పరిధిలోని వెంకటాద్రిపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనసేన పార్టీ నాయకులు మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో విద్యార్థులకు సరైన భోజనం పెడుతున్నారా లేదా అని తెలుసుకుని సోమవారం, గురువారం రోజుల్లో చివరలో భోజనం చేసిన విద్యార్థులకు గుడ్డు, చిక్కి దొరకడం లేదని విద్యార్థులు తెలియజేశారు. అందులో భాగంగా విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉంటే మాకు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు కాశిం శెట్టి సుధీర్, ఏఐఎస్ఎఫ్ కార్యవర్గ సభ్యులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ కూలీలకు కూలీ ఇవ్వండి


కూలీ అందలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్న మహిళలు

**బొమ్మనహాళ్, జనవరి 31 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కల్లుదేవనహల్లి గ్రామంలో ఉపాధిహామీ పనులు చేసిన కూలీలకు గత రెండు మాసాల నుంచి కూలీ అందలేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పని చేసిన కూలీలకు కూలీలు ఇవ్వకపోతే ఎలా బ్రతకాలని ఉపాధిహామీ సిబ్బందిని నిలదీశారు. గ్రామాలలో రైతుల పనులకు వెళ్తే ఒకరోజు కూలీ మరోరోజు కాకపోయినా వారానికోసారైనా మొత్తం కూలీ డబ్బులు ఇస్తారని, ప్రభుత్వం పనులు చేసి రెండు నెలలైనా కూలీలు ఇవ్వలేదంటే మా కుటుంబాలు ఎలా బ్రతకాలని వారు ప్రశ్నించారు. బకాయి కూలీలు ఇవ్వకపోతే ఉపాదిహామీ పనికి రావమని కూలీలు తెలియజేస్తున్నారు. మండలంలో 19 గ్రామ పంచాయితీలలో రోజుకు ఒక్కో గ్రామంలో 50 మంది వంతున పని చేసిన 750 మందికి రెండు మాసాల కూలీ మొత్తం మంజూరు చేయలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇది అధికారుల నిర్లక్ష్యమా, ప్రభుత్వానికి నిధులు లేవా, కూలీలకు కూలీ అందక అష్టకష్టాలు పడుతున్నామని, ప్రభుత్వం వెంటనే కూలీ మంజూరు చేయకపోతే మండల కేంద్రంలోగల ఎంపిడిఓ కార్యాలయం ముట్టడిస్తామని కూలీలు హెచ్చరించారు.

## ఎట్టకేలకు వెనుతిరిగిన నాయనపల్లి ఉపాధ్యాయులు

**లేపాక్షి, జనవరి 31 ప్రభాతవార్త :** డిసెంబర్ మొదటి వారంలో ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నాయనపల్లి పాఠశాల నుండి తిలక్‌నగర్ పాఠశాలకు ఉపాధ్యాయులను బదిలీచేయడం జరిగింది. అయితే నాయనపల్లి గ్రామస్తులు గత రెండు రోజులుగా ధర్నా నిర్వహిస్తున్నారు. దీంతో విషయాన్ని ఎంఇఓ డిఇఓకు తెలియచేయడం జరిగింది. ఒక ఉపాధ్యాయుని పట్ల గ్రామస్తులు ఈ విధంగాచేయడంతో ఆఉపాధ్యాయులను సాధ్యాసాధ్యాలను పరిశీలించి వెనక్కుపంపమని డిఇఓ ఎంఇఓను ఆదేశించారు. దీంతో ఎంఇఓఇన్‌చార్జ్ హెడ్మాస్టర్ అయిన ఆరీఫ్‌ను మంగళవారం మధ్యాహ్నం నాయనపల్లి పాఠశాలకు పంపడం జరిగింది. దీంతో గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## డ్రగ్ఇన్‌స్పెక్టర్ కార్యాలయం ప్రారంభం


కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**హిందూపురం టౌన్, జనవరి 31 ప్రభాతవార్త :** హిందూపురంలోని జిల్లా ప్రభుత్వాసుపత్రి ఆవరణలో మంగళవారం డ్రగ్ఇన్‌స్పెక్టర్ కార్యాలయాన్ని ప్రభుత్వాసుపత్రి సూపరి ంటెం డెంట్ డాక్టర్ రోహిల్ ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా 12 నూతన ఔషధ నియంత్రణ కార్యాలయ భవనాలను రాష్ట్ర ఆరోగ్యశాఖామంత్రి విడదల రజిని వర్చువల్ పద్ధతిలో ప్రారంభించారని ఔషధ నియంత్రణ అధికారి హనుమన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ షాప్ అసోసియేషన్ అధ్యక్షులు శివకుమార్, కార్యదర్శి అనిల్, మేడం వరప్రసాద్, కోశాధికారి రాజేష్, కార్యవర్గసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా నాయకులపై నమోదైన కేసు కొట్టివేత


కోర్టుకు హాజరైన నాయకులు

**హిందూపురం టౌన్, జనవరి 31 ప్రభాతవార్త :** 2015లో హిందూపురం వైకాపా నాయకులు శివకుమార్, ఆసీఫ్, నాగముణి, నాగభూషణంరెడ్డి, తదితరులపై అనంతపురం ఎస్‌సి, ఎస్‌టి కోర్టులో నమోదైన కేసును మంగళవారం న్యాయస్థానం కొట్టివేసినట్లు నాయకులు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నమోదైన ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటి కేసు దాదాపు 8 సంవత్సరాల అనంతరం కొట్టివేయడం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## సిపిఎం నూతన కమిటీ ఏర్పాటు

**లేపాక్షి, జనవరి 31 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఏపి టూరిజంలో మంగళవారం సమావేశం ఏర్పాటుచేసి సిపిఎం నూతనకమిటీని ఎన్నుకున్నారు. ఈసందర్భంగా మండల కార్యదర్శిగా కృష్ణమూర్తిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి సిపిఎం మండల బాధ్యుడు ప్రవీణ్‌కుమార్ హాజరయ్యారు. ఆయన ఆధ్వర్యంలో నూతన కమిటీ విధి విధానాలు తెలియచేశారు. సిపిఎం పార్టీ సభ్యత్వాలు చేయించాలని, ప్రజాపోరాటాలకు ముందుండి నడిపిస్తామని కృష్ణమూర్తి పేర్కొన్నారు. తనకు అప్పగించిన బాధ్యతను ప్రజా సమస్యలను తీర్చడంలో సాయశక్తులా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చిలమత్తూరు నాయకులు లక్ష్మినారాయణ, కమిటీ సభ్యులు దేవరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న లబ్ధి పడ్డాయంటే కండువా వేసుకుంటా..

- లేకుంటే కండువా చించేస్తారా

- మాజీ సర్పంచ్ వైసీపీ నాయకులు సవాల్

**కణేకల్లు, జనవరి 31 ప్రభాతవార్త :** జగనన్న ప్రభుత్వంలో మూడున్నర ఏళ్లలో మాల్యం గ్రామం టిడిపి మాజీ సర్పంచ్ శోభకు జగనన్న ప్రభుత్వం ఇప్పటి వరకు రూ. 66 వేలు లబ్ది రూపంలో మాజీ సర్పంచ్ శోభా ఖాతాల్లోకి జమ అయ్యాయని, మే 13 2022 లో 5, 500 , జనవరి 1. 1. 2 వేలు. మే 5 2022 లో రూ. 5, 500 జగన్న ప్రభుత్వం ఆర్థిక సాయం అందిందని వైసీపీ నాయకులు తెలియజేశారు. అయితే మాజీ సర్పంచ్ శోభా తమ ఖాతాల్లోకి లబ్ధి నగదు 66 వేలు జమ అయినట్లు నిరూపిస్తే వైసీపీ కండువా వేసుకుంటానని లేకుంటా తనపై మాట్లాడిన వైసీపీ నాయకులు కండువా చించి వేసుకుంటారని సవాల్ చేసింది.

## టిడిపి ప్రత్యేక పూజలు


పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**చిలమత్తూరు, జనవరి 31 ప్రభాతవార్త :** నందమూరి తారక రత్న త్వరగా కోలుకోవాలని మండలంలోని చేనేపల్లి గ్రామంలోని శ్రీ నాగసుబ్రమణ్యేశ్వరస్వామి దేవాలయంలో టిడిపి చేనేపల్లి యువత ఆధ్వర్యంలో మంగళవారం మృత్యుంజయ మంత్రం పఠన చేసి విశేష పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం 101 టెంకాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రంగారెడ్డి, నాయకులు కొడికొండ బాలాజీ, నాగరాజు, నరేంద్ర, లాలేపల్లి రామాంజి, శ్రీరాములు, రాజశేఖర్, నరేష్, చేనేపల్లి యువత చౌడప్ప, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## లారీ - మోటర్‌సైకిల్ ఢీ - ఒకరికి గాయాలు




**చిలమత్తూరు, జనవరి 31 ప్రభాతవార్త :** మండలంలోని శెట్టిపల్లి గ్రామ పంచాయతీ గోరంట్ల - కోడూరు రోడ్డుపై లారీ, మోటర్‌సైకిల్ ఢీ కొన్న సంఘటనలో మోటర్‌సైకిల్‌పై వెళుతున్న నల్లచెరువు మండలం చౌటిరాళ్లపల్లి గ్రామానికి చెందిన కేదార్‌నాథ్‌రెడ్డికి ఎడమకాలు విరిగి రక్తగాయాలయ్యాయి. గాయపడిన వ్యక్తిని చిలమత్తూరు ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం


అవార్డు గ్రహీతలను సన్మానిస్తున్న ఎంఈఓ, ఉపాధ్యాయులు

**కనగానపల్లి, జనవరి 31 ప్రభాతవార్త :** గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అవార్డులు అందుకున్న ఎంఈఓ కార్యాలయం అకౌంటెంట్ బుల్లే రాజేష్ బాబు, ఐఆర్పి జగదీశ్వరయ్యలను మండల విద్యాశాఖ అధికారి అరుణమ్మ ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యాలయంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ బాగా పనిచేసి మంచిపేరు తెచ్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌రవికిరణ్, ఎంఐఎస్ మండల కోఆర్డినేటర్ రామన్న, సిఆర్పిలో గట్టు మారుతి ప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులు తనిఖీ చేసిన పిడి రామాంజినేయులు


పనులు పరిశీలిస్తున్న డ్వామా పిడి రామాంజినేయులు

**కనగానపల్లి, జనవరి 31 ప్రభాత వార్త :** మండల పరిధిలోని మామిళ్లపల్లి గ్రామంలో ఉపాధిహామీ కింద చేపడుతున్న ఇంకుడు గుంతల పనులను డ్వామా పీడి రామాంజినేయులు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీల మస్టర్లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ సుధాకర్, ఈసి సాయి, టెక్నికల్ అసిస్టెంట్ విజయ్‌భాస్కర్, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## భూమిని పరిశీలించిన సబ్‌కలెక్టర్


భూమిని పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్ కార్తీక్

**చిలమత్తూరు, జనవరి 31 ప్రభాతవార్త :** కొంత మంది రైతులు అసైన్‌మెంట్ పట్టా మంజూరు కొరకు దరఖాస్తు చేసుకోవడంతో దేమకేతేపల్లి గ్రామ పొలం సర్వేనెంబర్ 67లోని 18.90 ఎకరాల భూమిని మంగళవారం పెనుకొండ సబ్‌కలెక్టర్ కార్తీక్ పరిశీలించారు. సదరు భూమి ఎలాంటి సాగులో లేదని తెలిపారు. అయితే సాగుకు అనువైన భూమి కాదని చర్చలు మొదలయ్యాయి. సబ్ కలెక్టర్ వెంట చిలమత్తూరు తహశీల్దార్, సిబ్బంది వున్నారు.

## రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో చిలమత్తూరు విద్యార్థుల ప్రతిభ


రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు

**చిలమత్తూరు, జనవరి 31 ప్రభాతవార్త :** తిరుపతిలో జనవరి 28 నుండి 30 వరకు జరిగిన స్కూల్‌గేమ్స్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో జరిగిన ఫుట్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీల్లో అండర్-19 విభాగంలో ఉమ్మడి అనంతపురం జిల్లా టీంలో పాల్గొని 8 టీంలపై గెలుపొంది మెయిన్ అటాకర్‌గా జి.విద్యాశ్రీ 4 గోల్స్ వేసి మొదటి స్థానంలో నిలవగా కడపలో జరిగిన ఫుట్‌బాల్ పోటీల్లో కెఎస్ సానియా అండర్-17 విభాగంలో ఆడి 3వ స్థానంలో నిలిచిందని మండల ఆర్డీటి కోచ్ గో గ్రీన్ నిర్వాహకుడు బాలాజీ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఫుట్‌బాల్ అసోసియేషన్ మెంబర్స్ పిడి లోకేశ్వరి, వెంకటేశులు, రాంమూర్తి, సనావుల్లా, విజయ్‌కుమార్, రంగారెడ్డిలు అభినందించారు.

## విశేష అలంకరణలో నేత్రానందకరంగా శ్రీ నెట్టికంటుడు

- వైభవంగా శ్రీవారి దేవాలయ ప్రాకారోత్సవం


విశేష పుష్పముల అలంకరణలో శ్రీ నెట్టికంటుడు


ఆలయ అధికారుల పర్యవేక్షణలో శ్రీవారి దేవాలయ ప్రాకారోత్సవ దృశ్యం

**గుంతకల్లు, జనవరి 31 ప్రభాతవార్త :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామివారి దేవస్థానంలో మంగళవారంను పురస్కరించుకుని ఉదయం శ్రీవారిని ప్రత్యేక పూజల నిర్వహణతో భక్తాదులు నేత్రానందకరంగా దర్శించుకున్నారు. అలాగే రాత్రి 7గంటల నుండి విశేష పుష్పములతో అలంకరించిన ప్రత్యేక పల్లకిపై శ్రీవారి ఉత్సవ మూర్తిని ఉపస్థితింపచేసి విశేష పూజలతో భక్తుల సందడిగా ఆలయం నుండి దేవస్థాన ం ప్రాంగణంలో శ్రీవారి ప్రాకారోత్సవం కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీవారికి అతిప్రీతికరమైన వారములలో శని, మంగళ వారములు ప్రతీతి. ఈక్రమంలో దేవస్థానం అధికారుల పర్యవేక్షణలో ఉదయం యధాప్రకారం ఆలయ అర్చక బృందం ఆధ్వర్యంలో శ్రీవారి మూలవరులను ఆలయ సాంప్రదాయ పద్దతిన విశేష అభిషేకాల అనంతరం స్వర్ణ వజ్రాభరణ కిరీట కవచ ధారణలతో పాటు వివిధ రకముల పుష్పములతో అలంకరణ గావించి సుందరంగా తీర్చిదిద్ది వైదికంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు, ఆలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అలాగే వివిద ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తాదులు సదరు కార్యక్రమంలో పాల్గొని తమతమ మొక్కులను తీర్చుకున్నారు.

## మహిళ అదృశ్యం


అదృశ్యమైన లక్ష్మీదేవి (ఫైల్‌ఫోటో)

**కొత్తచెరువు, జనవరి 31, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తలమర్ల గ్రామానికి చెందిన సాకె చిన్నక్క పెద్దకుమార్తె లక్ష్మీదేవి (28) అనే వివాహిత మహిళ శుక్రవారం నుండి అదృశ్యమైనట్లు ఆమె తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కె.ఎం.లింగన్న తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 7 సంత్సరాల క్రితం కర్ణాటక రాష్ట్రానికి చెందిన సుబ్బరాయప్ప అనే వ్యక్తితో వివాహం అయ్యిందని, వీరికి పిల్లలు కూడా ఉన్నారని, భార్యభర్తల మధ్య విభేధాలతో నాలుగు నెలల క్రితం నుండి లక్ష్మీదేవి తన పుట్టినిల్లు తలమర్లలోనే ఉండేదని, శుక్రవారం ఉదయం 08:30 గంటల సమయంలో ఆరోగ్యం సరిగా లేదని, పుట్టపర్తి ఆసుపత్రికి వెళ్ళొస్తానని చెప్పి ఇంటి నుండి వెళ్ళిందని, అప్పటి నుండి తిరిగి రాకపోవడంతో చుట్టు ప్రక్కల అంతా వెతికినా ఆమె కనుబడుట లేదని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్ఐ తెలియజేశారు. అదృశ్యమైన మహిళ ఇంటి నుండి వెళ్లే టప్పుడు నీలిరంగు చీర, ఎరుపురంగు అంచు కలిగి ఉందని, ఎత్తు సుమారు 5 అడుగుల 4 అంగాలు ఉంటుందని తెలియజేశారు. ఆచూకి తెలిసినచో 9440796838 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాల్సిందిగా ఎస్ఐ కోరారు.

## బాధ్యతలు సక్రమంగా నిర్వహించిన ప్రిన్సిపుల్ ఉద్యోగులపై చర్యలు తీసుకోండి

**శ్రీసత్యసాయిజిల్లా(వైద్యం), జనవరి 31, ప్రభాతవార్త**


ఎసిఎల్‌కు వినతిపత్రం అందిస్తున్న శ్రీసత్యసాయి త్రాగునీటి పారుదల సంస్థ ఉద్యోగులు

శ్రీసత్యసాయి ఉమ్మడి అనంతపురం జిల్లా నీటి సరఫరా పథకం నందు బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రిన్సిపుల్ ఉద్యోగులు తమ విధులు నిర్వహించడంలో అలసత్వం వహిస్తున్నారని, రికార్డులు సక్రమంగా నిర్వహించడం లేదని అటువంటి ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎసిఎల్ సూర్యనారాయణకు మంగళవారం శ్రీసత్యసాయి త్రాగునీటి పథకం ఉద్యోగులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రిన్సిపుల్ ఉద్యోగులు సకాలంలో నిర్వహణ బాధ్యతలు కాంట్రాక్టర్లకు అప్పగించడం లేదని, వేతన స్లిప్‌లు ఇవ్వడం లేదని, గత నాలుగు నెలలుగా వేతనములు లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. డిసెంబర్, జనవరి నెలలకు సంబంధించి ఇంతవరకు కాంట్రాక్టర్ ఎవరో తెలియని పరిస్థితి ఉందని, పనిని నేరుగా బోర్డు అధికారులు పర్యవేక్షిస్తున్నారని, కాంట్రాక్టర్ లేనప్పుడు ప్రిన్సిపుల్స్ ఎంప్లాయిస్ నిర్వహించాల్సిన బాధ్యతలను బోర్డు అధికారులకు గుర్తు చేయాల్సిందిగా విన్నవించడం జరిగిందన్నారు. రికవరీ చేసిన ఈ పిఎఫ్, ఇఎస్ఐ వాటాలను సంబంధిత సంస్థలలో చెల్లించకపోయినా, ప్రిన్సిపుల్ ఎంప్లాయి బోర్డు అధికారులు జోక్యం చేసుకోవడం లేదని, సకాలంలో వేతనం ఇప్పించే బాధ్యతలను బోర్డు అధికారులు పూర్తిగా విస్మరిస్తున్నారని, పేమెంట్ ఆఫ్ డిలే వేజ్ పద్దతిలో క్లైమ్ చేయడం కంటే ముందస్తు నోటీసుగా భావించవలసి వస్తోందని తెలియజేశారు. కనుక అధికారులు జోక్యం చేసుకొని కార్మికులకు న్యాయం చేయాలని వారు కోరినట్లు తెలిపారు.

## పారిశుద్ధ్య కార్మికులకు ఫేస్‌యాప్ రద్దు చేయాలి

- సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్


మాట్లాడుతున్న సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్

**పెనుకొండ, జనవరి 31 ప్రభాతవార్త :** పారిశుద్ధ్య కార్మికులకు ఫేస్ యాప్ తక్షణం రద్దు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులర్ ఉద్యోగులతోపాటు కాంట్రాక్టు కార్మికులు కూడా నూతన హాజరు విధానాన్ని అమలు చేయడం దారుణమన్నారు. పారిశుద్ధ్య కార్మికుల్లో స్మాట్‌ఫోన్ ఉపయోగించడం తెలియని వారు ఉన్నారన్నారు. కార్మికుల చదువులేదని ఫోన్లపై అవగాహన లేని క ఆర్మికులున్నారన్నారు. అటువంటి వారికి స్వయంగా ఎఫ్ఆర్ఎస్ తీసి పంపిస్తే జీతాలు వస్తాయి, లేకుంటే జీతాలు కట్ చేస్తారని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం నీతి మాలిన చర్య అన్నారు. కాంట్రాక్ట్ కార్మికులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందికాబట్టి తక్షణమే ఎఫ్ఆర్ఎస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు తిప్పన్న, నగర పంచాయితీ కార్మికుల యూనియన్ నాయకులు చిన్న వెంకటేష్, తిప్పన్న, నరసింహులు, సూరి, శాంతమ్మ, గంగ రత్నమ్మ, నరసమ్మ, లక్ష్మికాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## డివైఈఓ ఆకస్మిక తనిఖీ


ఇనగలూరు పాఠశాలల ప్రసంగిస్తున్న డివైఈఓ

**అగళి, జనవరి 31 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఇనగలూరు ఉన్నత పాఠశాలకు పెనుకొండ డివైఈఓ రంగస్వామి ఆకస్మికంగా హాజరై రికార్డులను పరిశీలించిన అనంతరం వార్షిక బడ్జెట్ వివరాలను ప్రధానోపాధ్యాయులతో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు రోజు పెట్టే మెనూ గురించి చర్చించడంతోపాటు నాడు-నేడు పనుల గుచించి మౌలిక సదుపాయాలు, విద్యార్థులకు మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం గురించి ప్రధానోపాధ్యాయులు రవికుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశానికి మండలంలోని వివిధపాఠశాలల ప్రధానోపాధ్యాయులుకూడా హాజరయ్యారు.

## ఘనంగా కొల్లాపురి మహాలక్ష్మి వేడుకలు


మహాలక్ష్మిని అలంకరించిన దృశ్యం

**అగళి, జనవరి 31 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కురుసొంగనపల్లి గ్రామంలో కొల్లాపురి మహాలక్ష్మి ఉత్సవ వేడుకలను మంగళవారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించుకున్నారు. రత్నగిరి గ్రామంలో వెలిసిన కొల్లాపురి మహాలక్ష్మి దేవతను అక్కడి నుంచి కురుసొంగనపల్లికి రప్పించి ఘనంగా వేడుకలను నిర్వహించారు. దేవీ ఉత్సవ విగ్రహాలను వివిధ రకాల పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించారు. మహాలక్ష్మి ఆసీనమైన ప్రాంతాన్ని మామిడి అరటి తోరణాలతో, పచ్చని పందిరితో అలంకరించి మహిళలు దేవికి దీపాలను, హారతులను పట్టారు. ఈ వేడుకలకు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. మహా మంగళ హారతి, అభిషేకం అనంతరం కార్యక్రమాలు పూర్తి కావడంతో గ్రామస్తులు వేడుకలకు హాజరైన భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు.

## ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, యువనేత వై.భీమరెడ్డిలను కలిసిన టౌన్ బ్యాంక్ డైరెక్టర్

-ఎన్నిక ఏకగ్రీవం కావడానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపిన మైనుద్దీన్



కొనకొండ్లలో ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, వైసీపీ యువనేత వై.భీమరెడ్డిలకు కృతజ్ఞతలు తెలుపుతున్న టౌన్ బ్యాంకు డైరెక్టర్ మైనుద్దీన్ దృశ్యాలు

**ఉరవకొండ, జనవరి 31 ప్రభాతవార్త :** ఉరవకొండ కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు డైరెక్టర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన మైనుద్దీన్ మంగళవారం ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, వైసీపీ యువనేత వై.భీమరెడ్డిను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలో ఎమ్మెల్సీ, యువనేతలకు షాలువాలుకప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. టౌన్ బ్యాంకు డైరెక్టర్‌గా ఏకగ్రీవంగా ఎన్నిక కావడానికి కృషి చేసినందుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిలాన్, శర్మాస్ తదితరులు ఉన్నారు.

## కాలినడకన వచ్చి శ్రీవారికి ఇరుముడి సమర్పించిన మాలదారుడు

-ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించిన ఈఓ కె.విజయ్‌కుమార్


ఇరుముడి సమర్పించడానికి కాలినడక పెన్నహోబిళం వచ్చిన భక్తుడితో ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్, శివభక్తులు

**ఉరవకొండ, జనవరి 31 ప్రభాతవార్త :** శ్రీ లక్ష్మినరసింహస్వామి మాల ధరించిన ఉరవకొండ మండలం బూదగవి గ్రామానికి చెందిన భక్తుడు నరసింహులు మంగళవారం గ్రామం నుండి కాలినడక వచ్చి ఇరుముడి సమర్పించాడని ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ తెలిపారు. శ్రీ లక్ష్మినరసింహ స్వామి మాలధారణ కార్యక్రమం కొత్తగా ప్రారంభించగా మాల వేసుకున్న భక్తుడు ఇరుముడిని దాదాపు 15 కిలోమీటర్లు కాలినడక వచ్చి ఆలయంలో సమర్పించగా అర్చకులకే ప్రత్యేక పూజలు చేయించడం జరిగిందన్నారు. శ్రీవారి భక్తులు పవిత్రమైన మాలధరించి స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.

## శ్రీసుబ్రమణ్యేశ్వరస్వామికి పంచామృతాభిషేకాలు



**గుంతకల్లు టౌన్, జనవరి 31 ప్రభాతవార్త :** మద్దికెర మద్దమ్మకుంటపై వెలసిన కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీసుబ్రమణ్యేశ్వరస్వామికి మంగళవారం విశేషపూజలు, పంచామృతాభిషేకాలు, అర్చనలు, తదితర పూజలు నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ నిర్వాహకులు విజయప్రసాద్‌యాదవ్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

07ATP31_07ATP31.qxd 31-01-2023 PM 10:31 Page 1



## ఇంటి పట్టాలు మంజూరు చేయాలి

**తాడిపత్రిఅర్బన్, జనవరి 31 ప్రభాతవార్త**



తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

ఎస్‌సి నిరుపేద మాదిగలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ ఎంఆర్‌పిఎస్ నాయకులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో మంగళవారం తహశీల్దార్ మునివేలుకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ తాడిపత్రి నియోజకవర్గంలో 40 ఏళ్ల చరిత్రలో ఏ ఒక్కరు కూడా ఎస్‌సి నిరుపేద మాదిగలకు సెంటు స్థలం కూడా ఇవ్వలేదన్నారు. కలెక్టర్లు, ఆర్డీఒలు, ఇతర అధికారులు ఎక్కడైనా ప్రభుత్వ స్థలాలు వుంటే చూపించండి ఇస్తామంటూన్నారే తప్పా ఇవ్వడంలేదన్నారు. పలుమార్లు ఇళ్ల లేని మాదిగలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ఉన్నతాధికారులకు విన్నవించుకుంటున్నా స్పందించడంలేదన్నారు. మీరైనా స్పందించి ఇళ్లలేని ఎస్‌సి నిరుపేద మాదిగలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ తహశీల్దార్‌కు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారప్రతినిధి సింగవరం కుళ్లాయప్ప, తాడిపత్రి పట్టణ అధ్యక్షులు గిత్తరాజు, తాడిపత్రి యువసేన అధ క్షులు దూల విజయ్‌కుమార్, యాడికి వార్డుమెంబర్ సూరి, పెండేకల్లు నారాయణస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు బుగ్గ రామాంజినేయులు, గౌరవాధ్యక్షులు డి.చంద్రశేఖర్, తాడిపత్రి మండల అధ్యక్షులు జూటూరు లక్ష్మినారాయణ, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## గుత్తికోట గురించి విద్యార్థులకు అవగాహన



గుత్తికోట గురించి వివరిస్తున్న దృశ్యం

**పెద్దవడుగూరు, జనవరి 31 ప్రభాతవార్త**

మండలంలోని భీమునిపల్లి పాఠశాలలోని విద్యార్థులకు గుత్తి కోట చరిత్ర గురించి గుత్తి కోట సంరక్షణ సమితి ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ప్రధాన కార్యదర్శి వై.రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ 2 వేల సంవత్సరాల చరిత్ర కలిగిన గత్తికోటలో 101 బావులు, గుర్రపుశాల, ఏనుగుశాల, రాణి వాసాలు వున్నాయన్నారు. వాటి గురించి విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. సెలవురోజుల్లో గుత్తికోటను సందర్శించి చరిత్ర విశేషాలు తెలుసుకోవాలని ఆయన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గుత్తికోట సంరక్షణ సమితి నాయకులు రాజశేఖర్, జ్ఞానశేఖర్‌రెడ్డి, వైసిపి సోషియల్ మీడియా నియోజకవర్గం కన్వీనర్ బ్రహ్మారెడ్డి, వెంకీ, ఉపాధ్యాయులు రామాంజినేయులు, నరసింహ, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు బాలబ్రహ్మానందసరస్వతి రాక

**తాడిపత్రిఅర్బన్, జనవరి 31 ప్రభాతవార్త**



బాలబ్రహ్మానందసరస్వతి

నైమిశారణ్య పీఠాధిపతి, హిందూ ధార్మిక సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీబాలబ్రహ్మానందసరస్వతి బుధవారం పట్టణ సమీపంలోని శ్రీబుగ్గరామలింగేశ్వర స్వామి ఆలయానికి రానున్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారు, అమ్మవారిని దర్శించుకుని అనంతరం ఉదయం 11 గంటలకు శ్రీబుగ్గరామ లింగేశ్వరస్వామి వారి భాష్య ప్రవచనాలు గావించనున్నారు. కావునా భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆలయ ఇఒ నరసయ్య, ఆలయ కమిటీ ఛైర్మన్ పివిఎస్ ఆంజనేయులు, కమిటీ సభ్యులు రాఘవరెడ్డి, హరిప్రసాద్, రమేష్, భగీరథమ్మ, లక్ష్మీదేవి తెలిపారు.

## రామాంజులునాయుడును అభినందించిన నారా లోకేష్



రామాంజులునాయుడును అభినందిస్తున్న నారా లోకేష్

**అమడగూరు, జనవరి 31 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో మొదటి నుండి ఉత్సాహంగా పాల్గొన్న టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజులునాయుడును నారా లోకేష్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ నీవు మాకు ఆదర్శమంటూ రామాంజులునాయుడును ప్రశంసించారు. చంద్రబాబును ముఖ్యమంత్రి చేయడమే నా ధ్యేయమని ఆయన తెలిపారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం



ఎస్ఐ సతీమణిని సన్మానిస్తున్న దృశ్యం

**అమడగూరు, జనవరి 31 ప్రభాతవార్త**

మండలంలోని గాజులపల్లి వద్ద వున్న శ్రీమాతృశ్రీ వృదా ్ధశ్రమంలో మంగళవారం ఒడిసి ఎస్ఐ గోపి, మహానిత దంపతుల కుమారుడు ఆర్చన్ పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార ్యక్రమాన్ని ఏర్పాటు చేయడంతో పాటు వృద్ధాశ్రమానికి నిత్యావసరసరుకులు, పాలు, బ్రెడ్లు అందచేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ సతీమణి మహానితకు పూలమాల వేసి ఘనంగా సత్కరించి మీ కుమారుడు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆశ్రమ నిర్వాహకురాలు అరుణజ్యోతి, వృద్ధులు ఆశీర్వదించారు.

## వాహనాల వేలంలో రూ.5లక్షల ఆదాయం

**యాడికి, జనవరి 31 ప్రభాతవార్త**

మండలకేంద్రంలోని పోలీసుస్టేషన్‌లో మంగళవారం సిఐ రామకృష్ణ, ఎక్సైజ్ సిఐ వరలక్ష్మిల ఆధ్వర్యంలో 18 మోటర్‌సైకిళ్లు, రెండు ఆటోలకు వేలం నిర్వహించినట్లు వారు తెలిపారు. సెబ్ అధికారులు వరలక్ష్మి, సిఐ రామకృష్ణ, పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేలంలో మొత్తం 22 వాహనాలకు గాను అందులో రెండు మోటర్‌సైకిళ్లు నిరుపయోగంగా మారడంతో 18 మోటర్‌సైకిళ్లు, రెండు ఆటోలకు వేలం నిర్వహించారు. మొత్తం 20 వాహనాలకు వేలం నిర్వహించగా 4,30,500 రూపాయలు జిఎస్‌టి 77,490 రూపాయలు కలుపుకుని మొత్తం 5,07,990 రూపాయల ఆదాయం సమకూరినట్లు పోలీసు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, వేలంపాటదారులు పాల్గొన్నారు.

## మా ఘోష వినండి



సమావేశంలో మాట్లాడుతున్న వైస్‌చైర్మన్, కౌన్సిలర్లు

**తాడిపత్రి అర్బన్, జనవరి 31 ప్రభాతవార్త**

సార్... మా ఘోష వినండని టిడిపి మున్సిపల్‌వైస్‌చైర్మన్ అబ్దుల్‌రహీం, కౌన్సిలర్లు మల్లికార్జున, షెక్షావలి పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి నివాసంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కౌన్సిలర్ మల్లికార్జున మాట్లాడుతూ మున్సిపల్ కమీషనర్ గారు మీరు అధికారపార్టీ ఎలా చెబితే అలా చేస్తున్నారని డ్రైనేజి సమస్యలు చాలా వున్నాయని ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారన్నారు. మీరు అవి ఏవి పట్టించుకోకుండా అధికారపార్టీ ఎలా చెబితే అలా వ్యవహరిస్తున్నారన్నారు. డ్రైనేజి సమస్యలు చాలా వున్నా మీరు పట్టించుకోవడంలేదన్నారు. కౌన్సిల్‌మీట్‌లో సమస్యలు తలెత్తినా ఏమి తెలియనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. డ్రైనేజి సమస్యలు చాలా వున్నాయని చెబుతున్నా మీరు విరుద్ధంగా లేవని చెబుతున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తాడిపత్రి మున్సిపాలిటీలోనే జె.సి ప్రభాకర్‌రెడ్డికి ఎందుకు పట్టం కట్టారంటే మున్సిపల్‌చైర్మన్‌కు తాడిపత్రిలో ఎక్కడ డ్రైనేజి వుందో దాని సమస్య ఎలా పరిష్కరించాలో జె.సి ప్రభాకర్‌రెడ్డికి అంగుళం అంగుళం తెలుసన్నారు. ఇప్పటికైనా మీరు మారాలని పేర్కొన్నారు. మరోకౌన్సిలర్ షెక్షావలి మాట్లాడుతూ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి టిడిపి మున్సిపల్‌చైర్మన్ ఆరోగ్యంగానే వున్నారని మీరు చింతించాల్సిన అవసరం లేదన్నారు. ఆరోగ్య సమస్యలు ఎప్పుడూ చెప్పి రావని అది మీకు తెలుసని ఆయన పేర్కొన్నారు.

## ఘనంగా అవదూత నారాయణస్వామి ఆరాధనోత్సవం



స్వామికి పూజలు నిర్వహించిన దృశ్యం

**యల్లనూరు, జనవరి 31 ప్రభాతవార్త**

మండలంలోని పెద్దమల్లేపల్లి గ్రామం మఠం వద్ద మంగళవారం అవదూత నారాయణస్వామి ఆరాధనోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం నారాయణస్వామికి అభిషేకాలు, అర్చనలు, తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అక్కడ వున్న ఆంజనేయస్వామికి పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన చెక్కభజన హాజరైన భక్తులను ఆకట్టుకుంది.

## వాహనాల వేలం

**యల్లనూరు, జనవరి 31 ప్రభాతవార్త**



వాహనాల వేలం నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్‌లో ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన 5 మోటర్‌సైకిళ్లు, ఒక మహేంద్ర సబ్బోరోలకు మంగళవారం ఎక్సైజ్ సిఐ విజయ్‌కమార్, ఎస్ఐ రామ కృష్ణ ఆధ్వర్యంలో బహిరంగ వేలం నిర్వహించారు. ప్రభుత్వం 1,40,500 రూపాయలు నిర్ణయించగా వేలం ద్వారా 2,31,000 రూపాయలు వచ్చిందని ఇందులో ప్రభుత్వానికి 1,32,080 రూపాయల ఆదాయం సమకూరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## కుష్టువ్యాధిపై అవగాహన కార్యక్రమం



ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

**యల్లనూరు, జనవరి 31 ప్రభాతవార్త**

మండలంలోని తిరుమలాపురం గ్రామంలో మంగళవారం కుష్టువ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని సిహెచ్ఒ మధుకుమార్, సర్పంచు రామాంజులరెడ్డి ఆధ్వర యంలో నిర్వహించారు. ముందుగా కలెక్టర్ సందేశాన్ని సర్పంచు చదివి వినిపించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుష్టువ్యాధి ప్రాథమికంగా గుర్తించడానికి స్పర్శ లేకపోవడం చర్మంపై రాగిరంగు మచ్చలు రావడం లాంటివి వుంటే సమీపంలోని వైద్యులను సంప్రదించి పరీక్షలు నిర్వహించుకుంటే ప్రభుత్వం ఉచితంగా మందులు అందిస్తుందని వైద్యసిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ తిరుపాలయ్య, ఎంపిహెచ్ఎ నాగేశ్వర్‌రెడ్డి, లక్ష్మీ, ఎఎన్‌టి శ్యామలాదేవి, అంగన్‌వాడిటీచర్ పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిపై అవగాహన సదస్సు



కుష్టువ్యాధిపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ రెడ్డికుమార్‌రెడ్డి

**నల్లచెరువు, జనవరి 31, ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఎర్రగుంట్లపల్లి గ్రామసచివాలయం నందు ఆరోగ్య సిబ్బంది, సూపర్‌వైజర్ సుధాకర్ ఆధ్వర్యంలో కుష్టి వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటి ప్యారా మెడికల్ ఆఫీసర్ రెడ్డికుమార్ హాజరై కుష్టివ్యాధి పట్ల గ్రామంలోని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. మనిషికి స్పర్శ లేని మచ్చలు, రాగి రంగులు గల మచ్చలు, చర్మంపై బుడిపెలు ఉంటే కుష్టి వ్యాధి అయి ఉండవచ్చు. కుష్టి వ్యాధి మైక్రో బ్యాక్టీరియా లైఫ్ కీలకం ద్వారా కుష్టి వ్యాధి వస్తుందని, నల్ల మచ్చలు, తెల్ల మచ్చలు లాంటి లక్షణాలు కలిగి ఉంటాయని, నరాలు, చర్మం రోజు రోజుకు క్షీణించి పోతోందని, దాని ప్రభావం కుష్టి వ్యాధి బహిర్గంత కావడానికి మూడు సంవత్సరాలు పడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ సూర్యనారాయణరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, రాజ్యలక్ష్మీ, ఎంఎల్‌హెచ్‌పి హరిత, ఏఎన్‌యం భాగ్యమ్మ, ఆశ వర్కర్ జిఎం భాగ్యమ్మ, టి. ఉమాదేవి, అంగన్‌వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు.

## యువతి ఆత్మహత్యాయత్నం

**నల్లచెరువు, జనవరి 31, ప్రభాతవార్త:**

మండల కేంద్రానికి చెందిన ఓ యువతి వ్యక్తిగత కారణంతో విష ద్రావకం సేవించి మంగళవారం మధ్యాహ్నం సమయంలో ఆత్మహత్యకు ప్రయత్నించడం జరిగింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు 108 వాహనంకు ద్వారా కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం నిమిత్తం అనంతపురం ఆసుపత్రికి తరలించారు. ఈ విషయంపై ఎస్సై వరలక్ష్మి విచారణ జరిపి విషద్రావకం తీసుకోవగానికి గల కారణాలు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# సంక్షేమ పథకాలు చూసి సహించలేకపోతున్న టిడిపి



సమస్యలను పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి

**తనకల్లు, జనవరి 31, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని తవళం గ్రామ సచివాలయం పరిధిలోని నారేవారిపల్లి, గంగసానివారిపల్లి, చాపిరెడ్డిపల్లి, బండ్రేవారిపల్లి, తవళం నందు కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడద్ది గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి నిర్వహించారు. ఎమ్మెల్యే సిద్దారెడ్డికి ప్రజలు పూలమాలలతో, హారతులతో ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే గ్రామంలోని ప్రతి గడపను సందరి ్శంచి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఆనాడు తన సుధీర్ఘ పాదయాత్రలో ఏవైతే ప్రజలకు హామీ ఇచ్చారో వాటిని తూచా తప్పకుండా అధికారంలోకి వచ్చిన తర్వాత గడిచిన మూడన్నర సంవత్సరాల కాలవ్యవధిలో 98.55 శాతం హామీలను ప్రజల చెంతకు చేరవేశారన్నారు. లబ్ధిధారుడు ఏ కులం, ఏ మతం, ఏ పార్టీకి చెందిన వాడు అని చూడకుండా అర్హతనే ప్రామాణికంగా తీసుకొని సంక్షేమ పథకాలను వారి ఇంటి వద్దకే చేరవేయడం జరిగిందన్నారు. సచివాలయ వ్యవస్థలను వాలంటీర్ వ్యవస్థలను తీసుకువచ్చి దాదాపు 4 లక్షల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించారన్నారు. ఈ సచివాలయ వ్యవస్థల ద్వారా ప్రభుత్వ పాలనను ప్రజల వద్దకు చేరవేశారన్నారు. ఒకప్పుడు కులదృవీకరణ పత్రం, ఆదాయ దృవీకరణ పత్రం వంటి వాటికి రోజుల తరబడి మండల కార్యాలయాల వైపు తిరుగాల్సి వచ్చేదని, నేడు సచివాలయ వ్యవస్థల ద్వారా వాలంటీర్ ఇంఇ వద్దకే సేవలను అందిజేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగనన్న పాలనను యావత్ దేశం మొత్తం చూసే విధంగా ఒకరోల్ మోడల్‌గా తీర్చిదిద్దారన్నారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా ఆంధ్రరాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తున్నదని తెలిపారు. ప్రజల కోసం ఎన్ని చేస్తున్నా జగన్‌మోహన్‌రెడ్డి మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టే విధంగా ప్రజలంతా ఆశీర్వదించాలని, మీ ఆశీర్వచనంతో మళ్ళీ మళ్ళీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, వైసిపి మాజీ సమన్వయకర్త ఎస్‌యండి ఇస్మాయిల్, ఎంపిడిఓ పూల నరసింహులు, తహసిల్దార్ మదునాయక్, మండల కన్వీనర్ మధుసూధన్‌రెడ్డి, మార్కెట్‌యార్డ్ చైర్మెన్ ఈశ్వర్‌రెడ్డి, దేశాయ్ శ్రీహరిరెడ్డి, సర్పంచ్‌లు శ్రీనివాసులు, కృష్ణారెడ్డి, చిన్నపరెడ్డి, ఎంపిటిసిలు రమాదేవి, మాధవరెడ్డి, చలపతి, శ్రీనివాసులు, ఆసుప త్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ రామ్‌దేశాయ్, అగ్రిబోర్డ్ చైర్మెన్ కొండా మల్లికార్జున , మొబ్బు అశోక్‌వర్ధన్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ పూల శీన, రమేష్‌నాయక్, కొక్కంటి శ్రీనివాసులునాయుడు, చిదానందరెడ్డి, భక్తవత్సలరెడ్డి, సంజీవరెడ్డి, నాగభూషణరెడ్డి బడా, ఓం శీన, విజయ్‌కుమార్, శ్రీరాములు, శంకర్‌రెడ్డి, బిసి సెల్ నాయకులు దొరస్వామి, కురుబహరి, రమణ, మండ్లిపల్లిభాస్కర్‌రెడ్డి, పాలం సిద్దారెడ్డి, బాలిరెడ్డి, మైనార్టీ నాయుకలు బాబాఫక్రుద్దీన్, గౌస్‌పీర్, కొండా సుధాకర్, తాహీర్, రహంతుల్లా, అయూబ్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్‌లు పాల్గొన్నారు.

# ప్రజలకు త్రాగు నీరు సరఫరా చేయాలి

### - మున్సిపల్ సమావేశంలో డిమాండ్ చేసిన కౌన్సిలర్లు





మున్సిపల్ కార్యక్రమంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ పరికి నజుమున్నీసా, హాజరైన మున్సిపల్ కౌన్సిలర్లు

**కదిరి, జనవరి 31 ప్రభాతవార్త**

వచ్చే వేసవి దృష్ట్యా కదిరి పట్టణంలో 36 వార్డులకు చెందిన ప్రజలకు నిరంతరాయంగా త్రాగునీరు సరఫరా చేసేలా అధికారులు, ప్రజా ప్రతినిధులు చర్యలు చేపట్టాలని కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. కదిరి మున్సిపల్ సమావేశం చైర్‌పర్సన్ పరికి నజుమున్నీసా సాధిక్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ.. ప్రస్తుతం కొన్ని వార్డులలో వీధిలైట్లు సక్రమంగా వెలగడం లేదని వాటిని మరమ్మత్తు చేయాలన్నారు. అలాగే నిజాంవలి కాలనీ, పుటాగుల్లా, స్మశానం పేట, రాయచోటి రోడ్డు, జోగుపాళ్యం, శివాలయం వీధులలో డ్రైనేజీ నీరు రోడ్లపైకి వచ్చి చాలా ప్రజలుచాలా ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా ప్రజలు స్వచ్ఛభారత్‌లో భాగంగా ఏర్పాటు చేసిన మొబైల్ వాహనంలో చెత్తా చెదారం వేసేలా అధికారులు చైతన్యం కల్పించాలని కౌన్సిలర్లు సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు, కౌన్సిలర్లు మురళీ, రంగారెడ్డి, ఎంఎన్ ఫయాజ్, కాశీం, కృపాకర్‌రెడ్డి, షాను, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు ఇంటి పట్టాలు ఇవ్వాలి:సిపిఐ



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

**ఓబుళదేవరచెరువు, జనవరి 31, ప్రభాతవార్త**

అర్హులైన నిరుపేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని పుట్టపర్తి డివిజన్ సిపిఐ కార్యదర్శి ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత నాలుగు రోజులుగా ఇనగళూరు రెవెన్యూ గ్రామం సర్వే నెంబర్ 380లో ఇంటి పట్టాలు ఇవ్వాలని ఇనగళూరు పంచాయితీ మజరా గ్రామాల ప్రజలు తాత్కాలిక గుడారాలు నిర్మించుకుని నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తున్న వారికి మద్దతు ప్రకటించారు. డివిజన్ కార్యదర్శి అంజనేయులు, నాయకులు చలపతి, రత్నాబాయి, రాములు మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ అధికార పార్టీ ప్రభుత్వం ఇల్లు కాదు జగనన్న పేరుతో కాలనీలు నిర్మిస్తామని గొప్పలు చెబుతోందన్నారు. కేవలం తమ పార్టీ నాయకులు, కార్యకర్తలకే ఇల్లు ఇచ్చారని అర్హులైన నిరుపేదలకు మొండి చేయి చూపరన్నారు. ఇనగళూరు పంచాయితీలో ఇల్లు ఉన్నవారికే ఇంటి నివేశస్థలాలు ఇచ్చారని అర్హులకు మొండి చేయి చూపరని విమర్శించారు. గత నాలుగు రోజులగా నిరుపేదలు గుడారాలు వేసుకుంటే వాటిని తొలగించేందుకు అధికార పార్టీ నాయకులు అధికారులను పంపి కేసులు బనాయిస్తామని బెదిరించడం సరికాదన్నారు. అరు ్హలను గుర్తించి ఇంటి పట్టాలు ఇచ్చేంత వరకూ ఇక్కడి నుంచి వెళ్లే ప్రసక్తేలేదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ విషయమై తహశీల్దార్ శ్రీధర్‌ను వివరణ కోరగా ఇనగళూరు పంచాయితీలో ఇది వరకే అర్హులైన నిరుపేదలను 114 ఇంటి నివేశస్థలాలు ఇచ్చామన్నారు. ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే వారిని గుర్తించి వారు ప్రభుత్వ భూమి ఎక్కడ ఉందో పరిశీలించి ఇంటి పట్టాలు ఇస్తామని తహశీల్దార్ శ్రీధర్ తెలిపారు.

## రాష్ట్ర అభివృద్ధి టిడిపితోనే సాధ్యం

**ఓబుళదేవరచెరువు, జనవరి 31, ప్రభాతవార్త**



ఇదేం ఖర్మ కార్యక్రమం నిర్వహిస్తున్న టిడిపి శ్రేణులు

రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం అని పలువురు టిడిపి నాయకులు ప్రజలకు వివరించారు. టిడిపి మండల కన్వీనర్ జయచంద్ర ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని మెయిన్‌రోడ్డు, బిసికాలనీల్లో ఇదేంఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమం రాష్ట్ర టిడిపి బిసి సెల్ నాయకులు అంజినప్ప, ఆర్ఎంపి జాకీర్, మండోజి ఆరీఫ్‌ఖాన్, షబ్బీర్, శ్రీనివాసులు, చంద్రశేఖర్‌రెడ్డి, మస్తానమన్మ తదితరులతో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి జగన్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ప్రజల కష్టాల నష్టాలు తొలగిపోవాలంటే మళ్లీ టిడిపి అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా చంద్రబాబు పగ్గాలు చేపడితే రాష్ట్రం సుభిక్షంగాను సురక్షితంగా ఉంటుందని ప్రజలకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో షాను, సొది నాగరాజు, కుమార్ రాయల్, అబ్లు పాల్గొన్నారు.

## వాహనాల వేలంలో రూ.8.99 లక్షల ఆదాయం

**అమడగూరు, జనవరి 31 ప్రభాతవార్త**

జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు పుట్టపర్తి ఎస్‌డిపిఒ డాక్టర్ టిడి యశ్వంత్ ఉత్తర్వుల మేరకు పెనుకొండ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ రవికుమార్ ఆదేశాల మేరకు నల్లమాడ సిఐ నిరంజన్‌రెడ్డి, తనకల్లు ఎస్ఐ జయనాథ్‌రెడ్డిల పర్యవేక్షణలో మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్‌లో మంగళవారం ఎస్ఐ వెంకటనారాయణ ఆధ్వర్యంలో వాహనాల వేలం నిర్వహించారు. అక్రమ మద్యం, నాటుసారా తరలిస్తూ పట్టుబడిన 77 మోటర్‌సైకిళ్లకు సంబంధించి నిర్వహించిన వేలంలో ప్రభుత్వానికి 8,99,888 రూపాయల ఆదాయం సమకూరినట్లు ఎస్ఐ తెలిపారు. సదరు మొత్తాన్ని జిఎస్‌టితో సహా ప్రభుత్వ ఖాతాకు జమ చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ సుధాకర్, కానిస్టేబుళ్లు విజయ్‌కుమార్, వెంకటరమేష్, విజయభాస్కర్, భార్గవ్, రత్నాకర్, చంద్రహాస్‌లు పాల్గొన్నారు.

## తాగునీటి వ్యాన్‌ను ఢీ కొన్న లారీ

### -ఇద్దరికి గాయాలు - ఒకరి పరిస్థితి విషమం

**ముదిగుబ్బ, జనవరి 31 ప్రభాతవార్త**



గాయపడిన శ్రీరాములు,హకీబ్



మండల కేంద్రంలోని కెనరా బ్యాంకు సమీపంలో తాగునీటి వ్యాన్‌ను లారీ ఢీ కొనడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కదిరి - అనంతపురం జాతీయ రహదారిపై స్థానిక కెనరా బ్యాంకు సమీపంలో మంగళవారం సాయంత్రం ఒక హోటల్‌కు రోడ్డు పక్కన తాగునీటి వ్యాన్ ఆపి నీరుపడుతుండగా అనంతపురం వైపు నుండి కదిరి వైపు వేగంగా వెళుతున్న లారీ పక్కన వున్న తాగునీటి వ్యాన్‌ను ఢీ కొంది. అందులో కూర్చున్న వ్యాన్ యజమాని శ్రీరాములు, వ్యాన్ వెనుక వైపు నీరు పడుతున్న హోటల్ నిర్వాహకుడు హకీబ్‌లకు తీవ్రగాయాలయ్యాయి. వారిలో వ్యాన్ యజమాని శ్రీరాములు పరిస్థితి విషమంగా వుందన్నారు. స్థానికులు పోలీసుల సాయంతో 108 వాహనంలో గాయపడిన వారిని కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వారి పరిస్థితి విషమంగా మారడంతో తిరిగి వారిని అనంతపురం ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ హేమంత్‌కుమార్ తెలిపారు. విషయం తెలిసిన వెంటనే ఎస్ఐ అక్కడికి చేరుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## కుష్టువ్యాధి పట్ల ప్రజలు భయపడాల్సిన పని లేదు

**నల్లమాడ జనవరి 31 ప్రభాతవార్త,**



కుష్టువ్యాధిపై అవగాహన నిర్వహిస్తున్న దృశ్యం

కుష్టువ్యాది సోకిన రోగులు భయపడాల్సిన పని లేదని, ఈ రోగానికి ప్రభుత్వం ఖరీదైన మందులను ఉచితంగా అందిస్తుందని సీహెచ్‌ఓ రామాంజులు తెలిపారు. జాతి పిత మహాత్మగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం జనవరి 30వ తేది నుంచి ఫిబ్రవరి 13వ వరకు 15రోజుల పాటు కుష్టువ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పించడం కోసం స్పర్శ కుష్టువ్యాధి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలం లోని పాతబత్తలపల్లి పంచాయితీలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీహెచ్‌ఓ మాట్లాడుతూ కుష్ట వ్యాధి రోగులకు రకరకాల రూపాలతో వ్యాపిస్తుందని, ప్రజలు ఈ రోగానికి భయపడాల్సిన అవసరం లేదని, ఈ రోగాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం ఉచితంగా మందులు పంపిణీ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచు రెడ్డెమ్మ, సూపర్‌వైజర్లు మంజులా, సాలెమ్మ, ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## గ్రామ కమిటీలతోనే పార్టీ బలోపేతం

**గాండ్లపెంట, జనవరి 31, ప్రభాతవార్త:**



సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

గ్రామ కమిటీల ఏర్పాటుతోనే తెలుగుదేశం పార్టీ బలోపేతం అవుతుందని గొడ్డువెలగల మాజీ సర్పంచ్ ప్రసాద్ పేర్కొన్నారు. మండంల పరిధిలోని కురుమామిడి గ్రామం రెక్కమానులో మంగళవారం మూడు గ్రామాలతో గ్రామ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ కదిరి నియోజకవర్గం తేదేపా ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు గ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా గ్రామాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి గ్రామ కమిటీలను ఎంపిక చేయాలని కార్యకర్తలకు సూచించారు. గ్రామాల్లో ఎవరికి ఏ సమస్య జరిగినా గ్రామ కమిటీ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో ఏం జరుగుతుందో తెలుసుకొని కమిటీ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అంతేకాకుండా గ్రామ కమిటీలతో పార్టీ మరింత బలోపేతం చేయడానికి ఈ కమిటీలు ఎంతో దోహదపడతాయన్నారు. కావున ప్రతి ఒక్కరూ గ్రామ కమిటీల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు నాగభూషణం, చలపతినాయుడు, లోకేష్, గంగిరెడ్డి, వెంకటాద్రి, అశ్విన్‌కుమార్, మల్లికార్జున, వెంకటరమణ నాయక్, వెంకటరమణ, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలతో ప్రతి ఇంటా ఆనందం

## - గడపగడప కార్యక్రమంలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం రూరల్, జనవరి 31 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో ప్రతి ఇంటా ఆనందం ఉందని అనంత అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. మంగళవారం అనంత రూరల్ మండలంరుద్రంపేట పంచాయితీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్,ఎంపిపి గుజ్జల వరలక్ష్మి ఈశ్వరయ్య, వైకాపా నాయకులు,అధికారులతో కలిసి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నిర్వహించి గ్రామం లోని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ఆయా కుటుంబాలకు కలిగిన లబ్ధిని వివరిస్తూ లబ్ధి పత్రాలను అందజేశారు.వలంటర్లీ మరింత మెరుగా పని చేసి ప్రభుత్వం అందించే ప్రతి ఒక్క సంక్షేమం అర్హులందరికి చేరా లని సూచించారు.స్థానికంగా ఉన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆది కారులను,సర్పంచ్‌కు ఆదేశించారు.ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రంలో కుల,మత, పార్టీ లతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి వలంటరీ, సచివాలయ వ్యవస్థ ద్వారా పథకాలను అంద జేస్తుం దన్నారు. గత పాలకుల కంటే ఇప్పుడు రుద్రంపేట గ్రామ పంచాయితీని అభివృద్ధి బాటలో తీసుకపోవడం జరుగు తుం దన్నారు. గ్రామంలో ఏ సమస్య అయిన ఉంది అని నా దృ ష్టికి వస్తే వాటిని వెంటనే పరి ష్కరించాలని సర్పంచ్‌కు, పంచాయితీ కార్యదర్శికి, సచి వాలయ సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. పంచాయి తీ అభివృద్ధిలో ఎక్కడారాజీ పడలే దని అభివృద్ధే ధ్యేయంగా ముం దుకు సాగడం జరుగు తుంద న్నారు. ఈకార్యక్రమంలో సచి వాలయ కన్వీనర్ ఆల మూ రు శ్రీనివాసరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, జెడ్పీటిసి చంద్రకుమార్, వైఎస్ ఎంపిపి బాలాజీ, ఎంపిటిసిలు మహబూ బ్‌బీ, నారాయణమ్మ, మాజీ ఎంపిటిసి రాఘవరెడ్డి, మహిళానాయకురాలు కృష్ణవేణి,వైకాపా నాయకులు ఎంఎస్ ఎస్‌సాధిక్, ఎస్సీ సెల్‌రాష్ట్రకార్య దర్శిపురుషోత్తం,రుద్రంపేట పిపిసి డైరెక్టర్ గోవిం దరెడ్డి,మాజీసర్పంచ్ కుళ్లాయప్ప, తిరుపతి నాయుడు,వెంకటేష్ నాయక్, విజయ్, రామకృష్ణ, నవీన్,కొండద, రమణారెడ్డి,రామచంద్రారెడ్డి, లక్ష్మి నారా యణ,సంజీవులు, పద్మావతి,శోభ, నాగరాజు, ఓబుళపతి, వెంకట రాముడు,అధికారులు ఎంపి డిఓ బాబాఫకృద్దీన్, శ్రీవాసులురెడ్డి, అంజినే యులు, మనోజ్,నల్లప్ప, పంచాయితీకార్యదర్శి నరసింహరెడ్డి, స్థానికనాయ కులు, సచివాలయసిబ్బంది, వార్డు సభ్యులు,వలంటర్లీ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల లబ్ధి పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే అనంత

# మైనార్టీలు ఇప్పుడు గుర్తుకు వచ్చారా లోకేష్

## - మైనార్టీల సంక్షేమం అంటే గుర్తుకు వచ్చేది వైఎస్ కుటుంబమే - నగర మేయర్ మహ్మద్ వసీం

అనంతపురం, జనవరి 31 ప్రభాతవార్త

అధికారంలో ఉన్నప్పుడు గుర్తుకు రాని ఎన్నికలు సమీపించే తరుణంలో మైనార్టీలు నారా లోకేష్‌కు ఇప్పుడు గుర్తుకు వచ్చారా అని నగర మేయర్ మహ్మద్ వసీం ప్రశ్నించారు. నగరంలోని 38వ డివిజన్ పరిధిలోని కోవూరు నగర్‌లోని సచివాలయం పరిధిలో మంగళవారం నగర మేయర్ మహ్మద్ వసీం పర్యటించి ప్రజలకు అందుతున్న సేవలు, వాలెంటీర్ల పనితీరు, పారి శుద్ధ్య నిర్వహణను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మేయర్ వసీం మీడియాతో మాట్లాడుతూ.. సిబ్బంది పనితీరు, ప్రజలకు అందుతున్న సేవల గురించి పరిశీలించేందుకు సచివాలయం పరిధిలో పర్యటించడం జరిగిందని సంతృప్తికర స్థాయిలో సిబ్బంది సేవలు అందిస్తున్నారని ప్రజలు పేర్కొన్నారన్నారు. అనంతపురం నగరంలో గత 30 ఏళ్లలో జరగని అభివృ ద్ధి నేడు అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నాయకత్వంలో ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌హోహన్‌రెడ్డి సహకారంతో జరుగుతోందన్నారు. పాదయాత్రలో నారా లోకేష్ అధికారంలోకి రాగనాఏ మైనా ర్టీలకు పెద్ద పీట వేస్తామని చెప్పారని 2014 నుంచి 2019 వరకు ముస్లిం మైనా ర్టీలకు ఏం చేశారో అంతా చూశారన్నారు. క్యాబినెట్‌లో మైనార్టీలకు ప్రాతినిధ్యం లేకు ండా మైనార్టీమంత్రిగా పల్లె రఘునాథరెడ్డిని నియమిం చడాన్ని ప్రతి ఒక్కరూ గమనించారన్నారు. నారా లోకేష్ ఎన్ని జిమ్మిక్కులు చేసినా ముస్లిం మైనార్టీలు నమ్మరని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఖాజా తదితరులు పాల్గొన్నారు.



కోవూరు నగర్‌లోపర్యటిస్తున్న మేయర్ వసీం

# పాఠశాల ఆవరణాల్లో మాదక ద్రవ్యాలకు చెక్ పెడదాం - జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

అనంతపురం కల్చరల్, జనవరి 31 ప్రభాతవార్త

పాఠశాలలు, కళాశాలల పరిధిలో మాదకద్రవ్యాలు, అసాంఘీక కార్యక్ర మాలకు అవకాశం ఉండకూడదని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులతో పేర్కొ న్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి మాదక ద్రవ్యాల నివారణ, పిల్లలను మత్తు పదార్థాలకు దూరంచేసే జాయింట్ యాక్షన్ ప్లాన్ అమలుపై జిల్లా స్థాయి సమన్వయ సమావేశాన్ని నిర్వహిం చారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పాఠశాలలు, మద్యం షాపులు, మెడికల్ షాపులలో సిసిటివిలు అమర్చి 18 ఏళ్ల వయస్సులోపు వారిలో మత్తు పదార్థాల విని యోగాన్ని పర్యవేక్షించా లన్నారు. మైనర్లలో మత్తు పదార్థాల ప్రభావంపై పల్లలతోపాటూ తల్లిదండ్రులను లక్ష్యంగా చేసు కుని అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఉపాధ్యాయులు విద్యా ర్థులకు చిన్న వయస్సు నుంచే సమాజంలో వారు పోషించాల్సిన పాత్ర గురించి అవగాహన కల్పించడం, జీవితంలో ఒక లక్ష్యం కోసం పని చేయ డం, సానుకూల ఆలోచనా విధానం అలవాటు చేయగలిగితే అసాంఘీక కార్యక్రమాలకు చెక్ పెట్టవచ్చన్నారు. ఈ సమావేశంలో సిడబ్ల్యూసి చైర్‌ప ర్సన్ మేడా రామలక్ష్మి, ఐసిడిఎస్ పిడి డాక్టర్ శ్రీదేవి, డిఎంహెచ్‌ఓ డాక్టర్ వీరబ్బాయి, జడ్పి సీఈఓ భాస్కర్‌రెడ్డి, మున్సి పల్ కమిషనర్ బాఘ్యలక్ష్మి, బాలల పరిరక్షణ అధికారి సుబ్రహ్మణ్యం, డీఈఓ కృష్ణయ్య, పీఓఎస్‌ఎస్‌ఏ తిలక్ విద్యా సాగర్, డీవీఈఓ వెంకట రమణనాయక్, ఆర్‌ఐఓ సురేష్‌బాబు, డిసిఆర్‌బి ఇన్స్‌పెక్టర్ విశ్వనాథచౌదరి, ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ గురునాథరెడ్డి, సబ్ ఇన్స్‌పెక్టర్ నరసనాయుడు, సిడిపి ఓలు, మెప్మా పిడి విజయలక్ష్మి, డీపీఓ ప్రభాకర్‌రావు, అసిస్టెంట్ కమిషనర్ ఎండో మెంట్స్ రామాంజినేయులు, డిసిపి సిబ్బంది, సేవా సంస్థల ప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మి



కార్యక్రమానికి హాజరైన అధికారులు

# బిఎల్‌ఓల విధులను నిర్వర్తించకపోతే సస్పెన్షన్‌కు సిఫారసు చేస్తాం

## - బిఎల్‌ఓల ఎంపికలో కొరవడిన పారదర్శకత - అధికారుల మధ్య నలుగుతున్న సచివాలయ మహిళా ఉద్యోగులు

పామిడి, జనవరి 31 ప్రభాతవార్త

బిఎల్‌ఓల విధులను తప్పనిసరిగా నిర్వర్తించాలని.. ఓటర్‌కార్డులకు ఆధార్ అనుసంధానం రెండు రోజుల్లో 80 శాతం పూర్తి కావాలని.. లేదంటే సస్పె న్షన్‌కు సిఫారసు చేస్తామని అధికారులు హుకుం జారీ చేస్తుండటం ద్వార సచివాలయ మహిళా ఉద్యోగుల్లో ఆందోళన మొదలైంది. ఓటర్ కార్డులకు ఆధార్‌ను అనుసందానం చేయాలంటూ ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు అధికారయంత్రాంగం బిఎల్‌ఓలతో సమావేశాలను నిర్వహిస్తూ త్వరతగతినా అప్పగించిన విధులను ముగించాలని ఆదేశాలిస్తున్న నేపద్యంలో మండల పరిషత్ అధికారులు గతంలో ఎప్పుడూ లేనివిధంగా సచివాలయ ఉద్యోగు లను బిఎల్‌ఓ విధులకు వినియోగిచుకోవాలంటూ రెవెన్యూ అధికారు లకు జాబితాను పంపించినట్లు తెలుస్తోంది. అయితే మండల పరిషత్ అధికారులు రెవెన్యూ అధికారులకు పంపించిన సచివాలయాల ఉదో్యగుల జాబితా ఆధారంగా బిఎల్‌ఓల ఎంపిక పారదర్శకత కొరవడినట్లు సమాచా రం. సచివాలయ ఉద్యోగుల్లో బిఎల్‌ఓల ఎంపికకు అందించిన జాబితాలోని పురుష ఉద్యోగుల విన్నపం మేరకు వారి స్థానంలో వివిధ శాఖల వారిని నియమిస్తున్న అధికారులు సచివాలయ మహిళా ఉదో్యగుల విన్నపాన్ని తిరస్కరించారన్నది పలువురి వాధన.

**రెండు రోజుల్లో 80 శాతం సాధ్యమా..?** బిఎల్‌ఓలుగా ఎంపికైనా వారికి అప్పగించిన పోలింగ్ స్టేషన్‌ల వారిగా ఓటర్‌లిస్టు ప్రకారం ఓటర్‌కు వారి ఆధార్ నెంబర్‌ను అనుసందానం చేసే ప్రక్రియలో రెండు రోజుల్లో 80 శాతం పూర్తి చేయాలని అధికారులు ఆదేశిస్తుండటంతో అది ఎంతమటుకు సాధ్యమ న్నది ప్రశ్నార్ధకంగా మారింది. అధికారులేమో వాలంటరీల ద్వార పోలింగ్ స్టేషన్ పరిదిలోని ఓటర్ల వద్ద ఆధార్ నెంబర్లను తెప్పించుకుని అనుసందానం చేయాలని సెలవిస్తున్న క్రమంలో అసలు వాలంటరీలు సచివాలయ ఉద్యోగు లకు సహకరిస్తారా.. అన్న అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. అధికారపార్టీ నాయకుల కనుసన్నల్లో మెదులుతున్న వాలంటరీలు ఇప్పటివరకూ ఎప్పుడూ సచివాలయాల వద్ద ఉన్నటువంటి దాఖాలాలు లేవు. బిఎల్‌ఓలుగా నియమింపబడ్డ ఉదో్యగుల సచివాలయాల పరిదిలోని వార్డు వాలంటరీలు అయితే ఉదో్యగులు చెప్పిన విధంగా నడుచుకునే అవకాశాలు న్నాయి కానీ ఉద్యోగులకు వారి వారి సచివాలయాల పరిదిలోని పోలింగ్ స్టేషన్‌లను కాకుండా వారికి సచివాలయాల సంబందమే లేని సచివాయాల పరిదిలో బిఎల్‌ఎలుగా విధులు నిర్వహిం చేవిధంగా అధికారులు ఉత్తర్వులు ఇవ్వటం కారణంగా రాజకీయ క్రీడలో ఉన్నటువంటి వార్డు వాలంటరీలు ఉదో్యగులకు ఎలా సహకరిస్తారని అలాంటప్పుడు అధికారులు ఆదేశించిన విధంగా ఓటర్‌కార్డులకు ఆధార్ నెంబర్ అనుసందానం ప్రక్రియ రెండు రోజులు 80 శాతం టార్గెట్‌ను ఎలా అధిగమిస్తాన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**పెన్షన్ ప్రక్రియకు అడ్డంకిగా మారనుందా..** ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పెన్షన్ ప్రక్రియను చేపడుతుంగా సచివాలయ ఉద్యోగులను బిఎల్‌ఓలుగా నియమించటం రెండు రోజుల్లో తమకప్పగించిన బాద్యతలను 80 శాతం పూర్తి చేయాలని అధికారులు ఆదేశాలు పెన్షన్ ప్రక్రియకు అడ్డంకిగా మారబోతున్నాయా అని పలువురు వాఖ్యానిస్తుండటం గమనార్హం. పెన్షన్ డబ్బును డ్రా చేసి పంపిణీని వేరొకరికి అప్పగించి బిఎల్‌ఓల విధులను చేపట్టాలని అధికారులు చెబుతుండగా ఎంతవరకు సమంజసం. ఇటీవల కాలంలో పట్టణంలోని ఓ సచివాలయంలో పెన్షన్ డబ్బును డ్రా చేసి లబ్దిదా రులకు పంపిణీ చేసేందుకు వార్డుల వారిగా డబ్బును విభజిస్తున్న క్రమంలో కొంత నగదు అపహరణకు గురవ్వగా పోలీస్‌స్టేషన్‌లో వాలంటరీలను పిలిపించి విచారించినప్పటికీ వారెవ్వరూ మేము తీసుకోలేదని చెప్పటం చేసేదేమీ లేక సచివాలయ అడ్మిన్ తన సొంత డబ్బును లబ్దిదారులకు చెల్లిం చాల్సిన పెన్షన్ డబ్బులోకి జమ చేయటం అందరికీ తెలిసిందే. మరి సచివాలయ ఉదో్యగులుగా లబ్దిదారులకు పెన్షన్ పంపిణీ చేయాల్సిన వారు బిఎల్‌ఓ విధులను నిర్వర్తించటం సాధ్యమా.. బిఎల్‌ఓలుగా విధులు నిర్వర్తిస్తే పెన్షన్ పంపిణీని వేరొకరికి అప్పగించాల్సి వచ్చినప్పుడు పంపిణీ చేయాల్సిన పెన్షన్ డబ్బులో ఏవైనా సమస్యలొస్తే అందుకు బాద్యత వహించాల్సింది సచివాలయ ఉదో్యగులే కాబట్టి వారు అటు బిఎల్‌ఓల విధులు ఇటు సచివాలయ విధులతో పాటు పెన్షన్ పంపిణీ విధులను నిర్వరిస్తూ డబుల్ రోల్ పాత్రను పోషించనున్నారా.. అది సాధ్యమయ్యే పనేనా.. ప్రత్యామ్నా య మార్గాలు ఏవన్నది అధికారులే చెప్పాల్సి వుంది.

**సచివాలయాల్లో ఉదో్యగులు ఎందరు :** మండలంలో ఎన్ని సచివాలయాలున్నాయి.. వాటిలో ఎంతమంది ఉద్యోగులున్నారు.. పురు ష లు, మహిళలు ఎందరు.. వారిలో బిఎల్‌ఓలుగా ఎంతమందిని నియ మిం చారు.. నియామకం వారెందరు.. పురుష ఉద్యోగులను బిఎల్‌ఓలుగా నియ మించి మహిళా ఉదో్యగులకు ఎందుకు మినహాయింపు ఎందుకి వ్వకూడ దూ.. బిఎల్‌ఓలుగా నియమింపబడ్డ పురుష ఉద్యోగుల విన్నపాలను మన్ని స్తూ వారిని బిఎల్‌ఓ విధులను తప్పిస్తూ మహిళా ఉద్యోగుల విన్నపాలను పట్టించుకోకుండా వారిని బిఎల్‌ఓలుగా ఎందుకు కొనసాగి స్తున్నారో సర్వత్ర చర్చానీయాంశంగా మారింది. ఆరోగ్య, కుటుంబ సమస్యలు, ఉద్యోగ బా ద్యత వెరసి బిఎల్‌ఓ విధులు తమకు ఇబ్బందికరంగా మారిందని మమ్మల్ని బిఎల్‌ఓల విధుల నుండి తప్పించాలని సచివాలయాల మహిళా ఉద్యోగులు అధికారులకు తెలియజేస్తున్నప్పటికీ పట్టించు కోకపోవటంలో ఆంత ర్యమేమిటో అంతుపట్టని విధంగా తయారైంది. మండల ప్రజా పరిషత్, రెవెన్యూ అధికారుల మధ్య సచివాలయాల మహిళా ఉద్యోగులు నలుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.

# ఔషధ తనిఖీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

కదిరి టౌన్, జనవరి 31 ప్రభాతవార్త

కదిరి ఏరియా ప్రభుత్వ వైద్య శాల ఏరియా ఆసుపత్రిలో నూతనంగా నిర్మించిన ఔషధ తనిఖీ కార్యాలయాన్ని మంగళవారం కదిరి ఎమ్మెల్యే డా.పివి సిద్దారెడ్డి ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం ఆవరణలో ఎమ్మెల్యే మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ.. డ్రగ్ ఇన్స్‌పెక్టర్ రమేష్‌రెడ్డి చొరవతో నాణ్యతలో ఎటు వంటి రాజీ పడకుండా అద్భుతమైన భవనాన్ని నిర్మించిన కాంట్రాక్టర్ లోకేష్‌రెడ్డిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రంలోనే మొదటి సారిగా కదిరి ప్రాంతంలో డ్రగ్ ఇన్స్‌పెక్టర్ భవనాన్ని ప్రారంభించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కదిరి ప్రాంతంలోనే దాదాపు 500లకుపైగా మెడికల్ షాపులు, ఏజెన్సీలు ఉన్నాయని ఇక్కడ బిల్డింగ్ ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్య రంగానికి అత్యంత ప్రాముఖ్యతను ఇచ్చి నాడు నేడు కార్యక్రమం ద్వారా వైద్య విధానంలో విప్ల వాత్మక మార్పులు తీసుకొ చ్చారన్నారు. అలాగే ప్రతి ప్రభు త్వ వైద్యశాలలో అత్యాధు నికమైన పరికరాలు, ఆధునిక వసతి సౌకర్యాలు కల్పించి ప్రజ లకు కార్పోరేట్ వైద్యాన్ని అంది స్తారన్నారు. ఈ కార్య క్రమంలో డ్రగ్ ఇన్స్‌పెక్టర్ రమే ష్‌రెడ్డి, ఏరియా వైద్యశాల సూప రింటెం డెంట్ డా. హుస్సేన్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రజా ప్రతినిధులు, మెడికల్ స్టోర్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.



ఔషధ తనిఖీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

# ఔట్‌సోర్సింగ్ పారిశుద్ధ్య, ఇంజినీరింగ్ కార్మికులతో సమావేశమైన కమిషనర్

అనంతపురం, జనవరి 31 ప్రభాతవార్త

సదరు సమావేశములో పారిశుధ్య కార్మికులకు, ఇంజినీరింగ్ విభాగపు ఒప్పంద కార్మికులకు సంబంధించిన ఈపిఎఫ్, ఈఎస్‌ఐ మొత్తమును 2010 నుంచి ఇప్పటి వరకు వారి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయవలసినదిగా సక్రమంగా జమ జరిగేదట్లు ఎటువంటి పొరపాట్లు లేకుండా చూడవలసి నదిగా ఆదేశించియున్నారు. కార్మికులకు ఇవ్వవలసిన పనిముట్లు విషయంలో ఎటువంటి కొరత లేకుండా మూడు నెలలకు ఒకసారి అందేలా చూడాలని డిఈ రాంప్రసాద్‌ను ఆదేశించియున్నారు. ఈ విషయంలో ఏ మాత్రం జా ప్యం జరిగిన తీవ్ర పరిణామాలను సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకో వడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా కార్మికులకు అందవలసిన యూ నిఫ్యాం క్లాత్ అలవెన్స్‌స్, సబ్బులు, కొబ్బెర నూనె, పాదరక్షలు అందిం చుటకై టెండ ర్‌ప్రక్రియ పూర్తి అయ్యిందని వెంటనే వారికి అందవలసిన వస్తువులను ఎటువంటి జా ప్యం లేకుండా అందించ వలసినదిగా హెల్త్ ఆఫీసర్ గంగాధర్‌రెడ్డి, డీఈ రాం ప్రసాద్‌కి ఆదేశించ డమైంది. అదే విధంగా కార్మిక నాయ కులు లేవనెత్తిన పలు విషయాలపై తక్షణమే పరిష్క రించవల సినదిగా ఆదేశించా మన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ రమణరెడ్డి, ఎస్‌ఈ నాగమోహన్, వర్కర్ యూని యన్ నాయకులు, నగర పాలక ఆరోగ్య, ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కమిషనర్ భాగ్యలక్ష్మి

# క్రమశిక్షణతో విధులు సక్రమంగా నిర్వర్తిస్తూ మంచి పేరు తీసుకురండి

## - జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డీ మొబలైజేషన్ ముగింపు కార్యక్రమం

## - సమిష్టి విధులతో ప్రజలకు మెరుగైన సేవలందించాలని అదనపు ఎస్పీ పిలుపు

అనంతపురం క్రైం, జనవరి 31 ప్రభాతవార్త

క్రమశిక్షణతో విధులు సక్రమంగా నిర్వర్తిస్తూ పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని అదనపు ఎస్పీ ఇ.నాగేంద్రుడు పిలుపునిచ్చారు. జిల్లా సా యుధ పోలీసు బలగాలకు రెండు వారాలపాటు నిర్వహించిన డీ మొబలై జేషన్ కార్యక్రమం మంగళవారంతో ముగిసింది. జిల్లా ఎస్పీ పక్కీరప్ప ఆదే శాల మేరకు స్థానిక పోలీసు పరేడ్ మైదానంలో ముగింపు కార్యక్రమం నిర్వ హించారు. ముందుగా అదనపు ఎస్పీ పరిశీలన వాహనంపై వెళ్లి ఏ.ఆర్. ప్ల టూన్లను పరిశీలించారు. ఆ తర్వాత ప్లటూన్ల నుంచి గౌరవ వందనం స్వీకరి ంచారు. అనంతపురం ఆయన మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా ఏఆర్ విభాగానికి ప్రత్యేకత ఉంది. సాధారణ బందోబస్తు విధుల నుంచి శాంతి భద్ర తల సమస్యల వరకు ఏఆర్ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారు. జిల్లా ప్రశాంతంగా ఉంచడంలో సివిల్ పోలీసులతోపాటు ఏఆర్ విభాగం పని చేస్తూ కుడి భుజంగా నిలిచారన్నారు. అంతా సమిష్టిగా కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ హనుమంతు, ఏఆర్ డిఎస్పీ శ్రీనివా సులు, ఆర్ఐ శివరాముడు, ఆర్ ఎస్ఐలు రాజశేఖర్‌రెడ్డి, రమేష్ నాయక్, ప్రదీప్ సింగ్, పురుషోత్తం, మగ్బుల్, ప్రవీణ్ కుమార్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, సుధాకర్‌రెడ్డి, తేజ్‌పాల్, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అదనపు ఎస్పీ ఇ.నాగేంద్రుడు



డీ మొబలైజేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

# సెంట్రల్ యూనివర్సిటీకి నిధులను కేటాయించాలని ధర్నా

అనంతపురం న్యూ టౌన్, జనవరి 31 ప్రభాతవార్త

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలలో రాయలసీమ హక్కులలో భాగంగా అనంతపూర్ సెంట్రల్ యూనివర్సిటీకి నిధులను కేటాయించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని శ్రీకంఠం సర్కిల్ వద్ద ఉన్నటువంటి మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి విగ్రహం దగ్గర, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాటా ్డుతూ.. ఆంధ్రప్రదేశ్ 2014 విభజన చట్టంలోని రాయలసీమ హక్కుగా వచ్చినటువంటి అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీకుఇ 2016 నవంబర్‌లో డీపీలో చెప్పిన విధంగా తక్షణ కర్తవ్యంగా మొత్తం 902 కోట్లకు పైగా నిధులను కేటాయింపు అవసరమని ఈ నిధులను దశల వారీగా కేటా యిస్తా మని డీపీఆర్‌ని ఆమోదిస్తూ కేంద్ర ప్రభుత్వం హామీ ఇవ్వడం జరిగింది. దాని లో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం అనంతపురం జిల్లా బుక్క రాయ సముద్రం మండలంలోని జంతలూరు గ్రామం దగ్గర రైతుల నుంచి 495 ఎకరాలు యూనివర్సిటీ కోసం కేటాయిం చడం జరిగింది. నిధులు కేటాయి ంపు జర గని యెడల కచ్చితంగా సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థు లను కలుపుకుని, విద్యార్థి యువ జన సంఘాలతో పెద్ద ఎత్తున ఉద్య మం చేపట్టాల్సి వస్తుందని హెచ్చ రించారు. ఈ కార్యక్ర మంలో పిడిఎస్‌యు ప్రధాన కార్యదర్శి జి.వీరేంద్ర ప్రసాద్, టౌన్ అధ్య క్షులు బండారు శంకర్ ఐసా జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ అలాం జిల్లా ఉపాధ్యక్షురాలు భారతి అనంత హక్కుల పోరాట సంఘం అధ్యక్షులు సోమర రాహుల్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలియజేస్తున్న విద్యార్థి యువజన సంఘాలు

# రైతును శాస్త్రవేత్తగా తీర్చి దిద్దుతాం : కమిషనరేట్ ఏడిఏ

బుక్కరాయసముద్రం జనవరి 31 ప్రభాతవార్త

రైతును శాస్త్రవేత్తగా తీర్చి దిద్దుతామని కమిషనరేట్ ఏడిఏ పూర్ణచంద్రరావు పిలుపునిచ్చారు.మంగళవారం బుక్కరాయసముద్రం మండలంలో పసులూరు కొత్తపల్లి,దయ్యాలకుంటపల్లి గ్రామాల్లో జరుగుచున్న క్లస్టర్ స్థాయి పొలంబడి కార్యక్రమాన్ని తనిఖీచేశారు.రైతులు శివారెడ్డి, సత్య నారాయణరెడ్డి వేసిన వేరుశనగ పంట పరిశీలించారు.ఈ సందర్భంగ రైతులతో మాట్లడుతు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాదించేలా రైతుల్లో అవగాహన పెంపొం ది స్తూ ఆరోగ్యకరమైన పంటలను పెంచటమే తమ లక్ష్యం అన్నారు.పంట పొ లాల్లో మిత్రపురుగుల ఉధృతని తగ్గించాకోవచ్చని సూసించారు. రసా యనిక ఎరులను తగ్గించడం దీర్ఘకాలిక స్వల్పకాలిక ప్రయోజనాలను చీడపు రుగులు కలుపు నివారణతో దిగుబడులు పెంచుకో వచ్చన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవ సాయశాఖ అదికారి చంద్రనాయక్,ఆత్మ పీడీ మద్ది లేటి, అనంతపురం ఏడిఏ వెం కటరాముడు, సాకేంతిక వ్యవ సాయాధికారి రాకేష్ నాయక్, శంకర్‌లాల్, రైతు శిక్షణ కేంద్రం ఏడిఏ శైలజా కుమారి,మండల వ్యవసాయ శాఖ అధికారి శ్యా మ్ సుందర్‌రెడ్డి,సర్పంచు చినప రెడ్డి, సద్ద రమేష్, ఎం పీటీసి రమేష్, గ్రామరైతులు, రైతు భరోసాకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



పొలంబడిపై రైతులకు అవగాహన కల్పిస్తూన్న అదికారులు

# విద్యాబోధనకు ఆటంకంగా ఉన్న విద్యేతర పనుల నుంచి టీచర్లను మినహాయించండి

## - టీచర్లపై క్రమశిక్షణ చర్యలు నిలుపుదల చేయండి - ఫోర్టో విజ్ఞప్తి

అనంతపురం న్యూటౌన్, జనవరి 31 ప్రభాతవార్త

విద్యాబోధనకు ఆటంకంగా ఉన్న విద్యాతర కార్యక్రమాల నుంచి ఉపాధ్యా యులను మినహాయించాలని ఫోరం ఆఫ్ రిజిస్టర్డ్ టీచర్స్ ఆర్గనైజేషన్ (ఫోర్టో) చైర్మన్ కరణం హరికృష్ణ, సెక్రెటరీ జనరల్ సామల సింహాచలం ఒక ప్రక టనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇటీవల కాలంలో విద్యాశాఖ ప్రిన్సిపా ల్ సెక్రెటరీ క్షేత్రస్థాయిలో పాఠశాలలను తనిఖీ చేయడాన్ని తాము ఆహ్వా నిస్తున్నామన్నారు. ప్రిన్సిపాల్ సెక్రెటరీ తనిఖీ చేసినప్పుడు వర్క్ బుక్స్ దిద్దక పోవడం, పాఠ్య ప్రణాళిక లేకుండా బోధించడం, మార్కులు ఆన్‌లైన్‌లో నమోదు చేయకపోవడం తదితర లోపాలపై ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్య క్తం చేసినట్లు, కొందరిని సస్పెండ్ చేసినట్లు పత్రికల్లో వచ్చిందన్నారు. అ యితే పాఠశాలల్లో ఈ విధమైన పరిస్థిఉతలకు కారణం విద్యేతర కార్యక్రమా ల వల్లనే అని అన్నారు. ఇందువల్ల టీచర్లు మానసిక ఒత్తిడితో ఆందోళన చెం దుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విద్యా సంవత్సరం త్వరలోనే ము గుస్తున్నందున, ఉపాధ్యాయులకు తగినంత సమయం ఇవ్వాలని, అంత వర కు టీచర్లపై చర్యలు లేకుండా ప్రిన్సిపాల్ సెక్రెటరీ మానవతా దృక్పథంతో త గు ఆదేశాలు జారీ చేయాలని ఫోర్టో పక్షాన విజ్ఞప్తి చేస్తున్నామని పేర్కొన్నారు.

# వ్యవసాయ పరిశోధన స్థానంలో ఘనంగా కిసాన్‌మేళ

బుక్కరాయసముద్రం జనవరి 31 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మం డల పరిదిలోని ఆచార్య ఎన్‌జిరంగ వ్యవసాయ విశ్వ విద్యాలయం రేకులకుంట గ్రా మంలో మంగళవారం వ్యవ సాయ పరిశోదన స్థానంలో ఘ నంగ కిసాన్‌మేళ నిర్వ హించా రు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెన్నపూస గోపా ల్‌రెడ్డి ప్రభుత్వవిఫ్,స్థానిక ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, జిల్లాపరి షత్ చైర్మన్ బోయగిరిజమ్మ,వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోదనా సంచాలకులు ప్రశాంతి,సహా పరిశోదన సంచాలకులు డాక్టర్ ఎస్‌సి వెంకటేశ్వర్లు, వ్యవసా య, ఉద్యాన పాలక మండలి సభ్యులు, జిల్లా అదికారులు, జడ్పిటీ సీలు, ఎంపీటీసీలు,సర్పంచులు తదితిరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగ కార్యక్ర మంలో సమగ్ర వ్యవసాయం, పోషక ధాన్యాం, యాంత్రీకరణ,అనే ప్రదా న అంశంగా చర్చిజరిగింది.ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది రైతు లు,వ్యవసాయ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 60 స్టాల్స్ (విత్తనాలు,పురుగు మందులు, తెగుళ్ళ మందులు, వ్యవసాయ యాత్రీకరణ డ్రోన్లు,ట్రాక్టర్లు మిల్లెట్స్,ఫుడ్ ప్రాసెసింగ్ తదితిర స్టాల్స్)ను ఏర్పాటుచేశారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలంటే శాస్త్రవేత్తలు రూపొందించిన సాకే ంతిక పరిజ్ఞానాన్ని ఉపయేగించుకొని అధిక దిగుబడులు సాదించాలన్నారు.





సమావేశంలో మాట్లడుతున్న జిల్లాపరిషత్ చైర్మన్ బోయగిరిజమ్మ

# సింహ వాహనం పై రూరేగిన శ్రీ కొండమీదరాయుడు

బుక్కరాయసముద్రం, జనవరి 31 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో శ్రీ కొండమీదరాయస్వామి బ్రహోత్సవాల్లో మంగళవారం రెండవరోజు శ్రీ కొండమీద రాయుడు సింహవా హనం పై రూరేగించారు. స్వామివారి రథంను వివిదరకాల పుష్పలతో, రంగురంగుల విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగ అలంకరించి గ్రామంలోని శ్రీ లక్ష్మినారా యణస్వామి దేవాలయంనుండి బయ లు దేరి గ్రామంలో పురవీదుల గుండా మంగళ వాయిద్యాల మధ్య ఊరేగి ంచారు. భక్తులు స్వామివారికి కాయ కర్పూరం అందజేసి ముక్కులు తీర్చు కున్నారు. నేడు శ్రీవారు శేష వాహనం పై ఊరేగనున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులతో పాటు గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు తదితిరులు పాల్గొన్నారు.



సింహవాహనం పై రూగేగుతున్న శ్రీ కొండమీదరాయుడు

# మల్లన్న సన్నిధిలో ఎమ్మెల్యే వైవిఆర్

గుత్తి, జనవరి 31 ప్రభాతవార్త

మాఘమాసం పురస్కరించు కుని ప్రసిద్ధ శైవక్షేత్రమైన శ్రీశైలం మల్లికా ర్జునస్వామి ఆలయంలో ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి, వైకాపా గుత్తి ఇన్ చార్జ్ శ్రీనివా సరెడ్డిలు కుటుంబ సమే తంగా స్వామివారి దర్శనం చేసుకు న్నా రు. ఈ సందర్భంగా వారు స్వా మి వారికి ప్రత్యేక పూజలు చేయిం చారు. గుంతకల్లు నియోజక వర్గంలోని ప్రజలు సుఖసంతోషాలతో వుండా లని ఆ పరమేశ్వరున్ని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం దేవ స్థానం ప్రధాన అర్చకులు శివప్రసాద్‌స్వామి ఎమ్మెల్యే కుటుంబీకులను ఆశీర్వదించి స్వామివారి దేవస్థానం డైరీ, క్యాలెండర్లను అందచేశారు.



ఎమ్మెల్యే వైవిఆర్‌ను ఆశీర్వదిస్తున్న దృశ్యం

# రెడ్డిసంఘం అభివృద్ధికి పాటుపడుదాం..!

## - పట్నం సురేంద్రరెడ్డి

ఆత్మకూరు, జనవరి 31 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రెడ్డిసంఘం అభి వృద్ధికి కోసం ప్రతి ఒక్కరు కృ షిచేయాలని రాష్ట్ర రెడ్డిసంఘం కోశాధికారి పట్నం సురేంద్రరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆత్మ కూరు మండల కేంద్ర ంలో ఏర్పా టుచేసిన సమా వేశంలో ఆ యన మాట్లాడుతూ పారదర్శకతే ఏపిరె డ్డి సంఘం ప్రత్యేకతని, రెడ్డిసంఘాలు ఎన్ని ఉన్న ఏపి రెడ్డిసంఘం పారద ర్శకంగా ఉంటుం దన్నారు. రెడ్డిసంఘం అభివృద్ధి కోసం, కార్యక్రమాల కోసం సహకరించే దాతలకు కృతజ్ఞ తగా ఉంటూ పేద రెడ్ల అభ్యున్నతికి కృషిచేస్తా మన్నా రు.రాజకీయ నాయకులు ఏపి రెడ్డి సంఘానికి బాసటగా నిలిచి రెడ్ల సంక్షేమానికి గురించి ఆలోచించాలన్నారు. అనంతపురంలో త్వరలో ఏపి రెడ్డిసంఘం ఆధ్వర్యంలో ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామ యోధుడు రేనాటి సింహంగా కీర్తి గడించిన ఉయ్యాలవాడ నరసింహరెడ్డి విగ్రహ ప్రతిష్ఠ నిర్వహి స్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రెడ్డిసంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గంగులగూడ నరేష్‌కుమార్‌రెడ్డి,రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గట్టిరెడ్డి బైరెడ్డి,రాష్ట్ర విద్యార్థి భాగం అధ్యక్షుడు నితిన్‌రెడ్డి,రాష్ట్ర ప్రచార కార్యదర్శి రామకృష్ణరెడ్డి,జిల్లా అధ్యక్షులు రేనాటి నాగేశ్వరరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు